Published from Kakinada RNI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కావలెను

లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం, కోనసీమ జిల్లాల బ్యూరో ఇంఛార్జ్ లు పెద్దాపురం ,తుని, ప్రత్తిపాడు,అనపర్తి,కొవ్వూరు,గోపాలపురం,నిడదవోలు, రాజానగరం,కొత్తపేట,,కొత్తపేట, పి గన్నవరం, ముమ్మిడివరం,రాజోలు నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్
95021 16677

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:190 | బుధవారం | ఆగష్టు 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.190 | Wednesday | 13 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## పులివెందుల, ఒంటిమిట్టలో ముగిసిన జడ్పీటీసీ ఉప ఎన్నిక



ప్రజాభూమిప్రతినిధి,కడప :

కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక ముగిసింది. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికను కూటమి ప్రభుత్వం, వైఎస్సార్సీపీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. బ్యాలెట్ విధానంలో ఉదయం 7 గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఐదు గంటల వరకు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రెండు మండలాల్లోనూ దాదాపు 1500 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. పులివెందుల జడ్పీటీసీ స్థానానికి 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైఎస్సార్సీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో దాదాపు 10,600 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. ఆరు పంచాయతీల్లో దాదాపు 15 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. నల్లప రెడ్డిపల్లె మేజర్ పంచాయతీలోనే దాదాపు 4,000 కు పైగా ఓటర్లు ఉండటం గమనార్హం. ఈ 15 పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా పోలీసులు గుర్తించారు. అందుకే అక్కడ వెబ్ కాస్టింగ్‌తోపాటు సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.



## ఎక్స్‌ట్రాలు చేస్తే కాల్చి పడేస్తా.. వైసీపీ కార్యకర్తలకు డీఎస్పీ మాస్ వార్నింగ్..

ప్రజాభూమిప్రతినిధి,కడప:

పులివెందుల జెడ్పీటీసీ పోలింగ్ రసవత్తరంగా సాగుతోంది. ఈ మేరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నడుమ చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అవినాష్ రెడ్డిని పులివెందుల వైసీపీ ఆఫీస్‌కు పోలీసులు తరలించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య డీఐజీ కోయ ప్రవీణ్, అవినాష్ రెడ్డిని కలిశారు. భద్రతా కారణాల దృష్ట్యా వైసీపీ కార్యకర్తలను ఆఫీస్ ఖాళీ చేయాలని డీఐజీ ఆదేశించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న డీఎస్పీ మురళి నాయక్ వైసీపీ కార్యకర్తలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మీరు వైసీపీ కార్యకర్తలైతే.. తనది ఖాకీ యూనిఫామ్ అని.. ఎక్స్‌ట్రాలు చేస్తే.. కాల్చిపడేస్తానంటూ.. మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక.. ఎంపీ అవినాష్ సంచలన వ్యాఖ్యలు

ప్రజాభూమిప్రతినిధి,కడప:



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక మంగళవారం కడప జిల్లాలో ఉత్కంఠగా కొనసాగాయి. అటు స్థానిక వైఎస్సార్సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే జడ్పీటీసీ ఉప ఎన్నికపై ఎంపీ అవినాష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఇంత చెత్త ఎన్నికలు ఎప్పుడూ జరిగి ఉండవని అన్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి వేలాదిమందిని తీసుకొచ్చి పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచారని ఆరో పించారు. వైసీపీ ఏజెంట్లు, ఓటర్లను రానివ్వడం లేదని, ఉదయం 10 నుంచి 11 గంటల వరకు తామే ఓట్లు వేసుకుంటామని సిగ్గులేకుండా చెబుతున్నారని, పోలీసులు వారికే సపోర్ట్ చేస్తున్నారని అన్నారు.

మిగతా 2లో

## పంద్రాగస్టు నుంచి రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-




ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నుండి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఏడాది జూన్ 5 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ప్లాస్టిక్ వినియోగం వలన మానవాళికి కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ప్రభుత్వం అధికారులను అదేశించారు. సచివాలయంలో వివిధ శాఖ కార్యదర్శులతో ప్లాస్టిక్ యూసేజీపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే వివిధ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ మంచి నీటి సీసాలు, గ్లాసులు, ప్లేట్లు, కప్పులు, స్పూన్లు, పోర్కులు, ఫినాయిల్ సీసాలు, డబ్బాలు తదితర వస్తువులను పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై సీఎస్ విజయానంద్ చర్చించారు.

## 'స్త్రీ శక్తి'పై సీఎం చంద్రబాబు రివ్యూ..అధికారులకు కీలక సూచనలు

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-






ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. కాగా ఈ నెల 15న 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం అని సూచించారు. మహిళలకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు.అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది.

## ఆ ఖైదీలను వెంటనే విడుదల చేయాలి : రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

-శిక్ష అనుభవిస్తున్న జీవిత ఖైదీలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

- ఇదే కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడన్న సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ: వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిర్ణీత శిక్ష వ్యవధిని పూర్తి చేసుకున్న ఖైదీలను వెంటనే విడిచిపెట్టాలని మంగళవారం పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. 2002లో ఢిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పెహెల్వాన్‌కు ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తైంది. అయితే శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ పెహెల్వాన్ సుప్రీంను ఆశ్రయించాడు.

మిగతా 2లో

## ఆధార్‌ను ప్రామాణిక పత్రంగా భావించలేం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఆధార్‌పై సుప్రీంకోర్టు కీలక కామెంట్స్ చేసింది. పౌరసత్వం కోసం ఆధార్‌ను ప్రామాణిక పత్రంగా భావించలేమని ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు వ్యాఖ్యానించింది.ఈసీ తీసుకున్న నిర్ణయం వల్ల అనేక మంది ఓటర్లు జాబితా నుంచి తొలగిపోయే ప్రమాదం ఉందని పిటిషనర్ తరఫున హాజరైన కపిల్ సిబల్ వాదించారు. ముఖ్యంగా సరైన పత్రాలు సమర్పించని వారి ఓట్లు పోతాయని అన్నారు. 2003లో జాబితాలో చేరిన ఓటర్లు సైతం తాజాగా పత్రాలు సమర్పించాల్సి వస్తుందని తెలిపారు. ఒకవేళ సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోతారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం 7.24 కోట్ల మంది పత్రాలను సమర్పించినట్లు కపిల్ సిబల్ తెలిపారు. ఇంకా 65లక్షల మంది పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

## ఒడిశా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్‌లో రూ.4600 కోట్ల పెట్టుబడులు



### సెమీకండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటు

### ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్

న్యూఢిల్లీ :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్‌ఎం) కింద మరో నాలుగు సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.ఇప్పటికే వివిధ దశల్లో అమల్లో ఉన్న ఆరు ఆమోదిత సెమీ కండక్టర్ ప్రాజెక్టులతో భారత్‌లోని సెమీ కండక్టర్ వ్యవస్థ వేగం పుంజుకుంటోంది. ఈ రోజు ఆమోదం పొందిన నాలుగు ప్రతిపాదనలు ఎస్ఐసీసెమ్, కాంటినెంటల్ డివైజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సీడీఐఎల్), 3డీ గ్లాస్ సొల్యూషన్స్ ఐఎన్‌సీ, అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ (ఏఎస్ఐపీ) టెక్నాలజీల నుంచి వచ్చాయి.ఆమోదం పొందిన ఈ నాలుగు ప్రతిపాదనలు సుమారుగా రూ.4,600 కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ తయారీ సౌక ర్యాలను ఏర్పాటు చేసి 2034 మంది నిపుణు లకు ఉద్యోగాలు కల్పిస్తాయని అంచనా వేస్తు న్నారు. ఎలక్ట్రానిక్ తయారీ వ్యవస్థకు ప్రోత్సా హం పరోక్షంగా అనేక ఉద్యోగాలను సృష్టిస్తుంది.

**ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్టు - ప్రధానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు**


2లో

## జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారు: అంబటి రాంబాబు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం ముందు వైసీపీ నేతలు ధర్నాకు దిగారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఈసీకి వారు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబ టి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ... చరిత్ర లో ఇంత దారుణమైన ఎన్నికలను తన చరిత్రలో చూడ లేదని అన్నారు. ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకుని వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడాల్సి వస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం ఖాళీ స్థానాల్లో కాకుండా... కేవలం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మాత్రమే ఎన్నికలు పెట్టారని... ఈ స్థానాల్లో గెలిచి జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఓటరు స్లిప్పులను లాక్కొని, వాళ్ల మనుషులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని అంబటి విమర్శించారు.



గతంలో నంద్యాలలో ఇలాగే చేసి గెలిచారని చెప్పారు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులతో దొంగ ఓట్లు వేయించి గెలవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రజాప్రతినిధులను కూడా ఇళ్ల నుంచి బయటకు రానివ్వడం లేదని మండిపడ్డారు. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయని ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. టీడీపీ, ఈసీ, పోలీసులు కలిసిపోతే చేసేదేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ దుర్మార్గాలను అర్థం చేసుకుని ప్రజలు సమాధానం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు.




## ఓట్ల చోరీపై ఇండియా ఫోరం వినూత్న నిరసన

న్యూఢిల్లీ : ఓట్ల చోరీ'పై పార్లమెంట్‌లో ఇండియా ఫోరం మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపింది. మహిళా ఓటరు మింతా దేవి ముఖం ముద్రించి ఉన్న టీషర్ట్స్ ధరించి నిరసనలో పాల్గంది. టీషర్ట్ వెనుక భాగంలో 124 నాటౌట్ అని రాసి ఉంది. ప్రియాంకగాంధీ, గౌరవ్ గొగోయ్, వామపక్షాలు సహా డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి), శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన పలువురు ఎంపిలు ఈ టీషర్ట్స్ ధరించి నిరసన తెలిపారు. బీహార్‌లో దారుంధ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మింతా దేవి వయస్సు ఓట్ల జాబితాలో 124 సంవత్సరాలుగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆగస్ట్ 7న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో ఆమె పేరు సహా ఓటర్ల జాబితా ప్రకారం 100 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న ఇద్దరు మహిళల పేర్లను వెల్లడించారు.

మిగతా 2లో

## 'తాయుమనవర్ తిట్టం' పథకాన్ని ప్రారంభించిన స్టాలిన్



చెన్నై : రాష్ట్రవ్యాప్తంగా 21.7లక్షలకు పైగా వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసే 'తాయుమనవర్ తిట్టం' పథకాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళ వారం ప్రారంభించారు. ప్రతి నెలా రెండవ శనివారం, ఆదివారం లబ్ధిదారుల ఇంటివద్దకే పంపిణీ చేయనున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కింద 70 ఏళ్లు పైబడిన 20,42,657మంది వృద్ధులు, 1,27,797మంది విభిన్న ప్రతిభావంతులకు 34,809 రేషన్ దుకాణాల నుండి సరుకు పంపిణీ చేయనున్నారు.రీ పథకం కోసం రూ.30.16 కోట్ల అదనపు ఖర్చు చేయనున్నామని, ప్రజలకు సేవ చేయడం, రక్షించడమే తమ కర్తవ్యంగా భావిస్తున్నామని స్టాలిన్ పేర్కొన్నారు. తనకు ఇష్టమైన కార్యక్రమాల్లో ఇది ఒకటని, ఈ చొరవ దేశానికి ఆదర్శమని అన్నారు. నాలుగేళ్లలో 2,394 రేషన్ దుకాణాలను ప్రారంభించినట్లు గుర్తు చేసుకున్నారు. చెన్నైలోని తొండియార్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి పి.కె.శేఖర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు సహా సీనియర్ అధికారులు హాజరయ్యారు.

## పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక.. ఎంపీ అవినాష్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కమిషన్ ఉందో లేదో తెలియని ఫైర్ అయ్యారు.తనను అదుపులోకి తీసుకోవడం దారుణమని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఖండించారు. నోటీసు లేదా కారణం లేకుండా ఇది జరిగిందని, వందలాది మంది టీడీపీ మద్దతుదారులు ఎటువంటి పోలీసు చర్యను ఎదుర్కోకుండానే పులివెందులలోకి ప్రవేశించారని ఆయన ఆరోపించారు. వైఎస్ఆర్‌సిపి కూడా తన ఎంపికి మద్దతుగా గొంతు విప్పింది. "ఈరోజు తెల్లవారుజామున పులివెందులలో అవినాష్ రెడ్డి అరెస్టు పోలీసులు చేసిన దారుణమైన చర్య. ముందస్తు నోటీసు లేదా సరైన కారణం లేకుండా ఈ అరెస్టు జరిగింది" అని వైసీపీ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది.తీవ్ర జ్వరంతో బాధపడుతున్న అవినాష్ రెడ్డిని ఎంత వేడుకున్నా చెప్పులు లేకుండా ఈడ్చుకెళ్లారని, ప్రతిఘటించడానికి ప్రయత్నించిన అతని మద్దతుదారులపై "దురుసుగా" ప్రవర్తించారని వైసీపీ ఆరోపించింది. బూత్ కప్లింగ్ ఆరోపణలపై ఎంపీ చేసిన ఫిర్యాదులను విస్మరించారని, ఇది నిష్పాక్షికతపై సందేహాలు లేవనెత్తుతున్నాయని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది.

# సంపాదకీయం

## 476 పార్టీల రద్దు.. ఈసీ నిర్ణయం వెనుక అసలు కారణం ఇదేనా..?




ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల ఒక గన్యా దేశ పర్యటనలో భారత్ గురించి అద్భుతమైన విషయాలు వెల్లడించారు. భిన్నత్వంలో ఏకత్వం, పదుల సంఖ్యలో భాషలు, వందలాది పార్టీలు ఇలా చాలా చెప్పారు. ఆ సమయంలో ఆ దేశ ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఒక దేశం ఇలా కూడా ఉంటుందా..? అని భరత్ అంటే ప్రపంచానికి జ్ఞానం నేర్పిన గురువు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ప్రతి రాష్ట్రంలో అనేక పార్టీలు ఉన్నాయి. కేంద్రంలో కూడా కొన్ని ఉన్నాయి. కానీ అవి ప్రధానంగా రెండు పార్టీలకు అనుగుణంగా పని చేస్తాయి.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. కాబట్టి ప్రతి పార్టీ ఇక్కడ విలువైనదే. ప్రతి పార్టీకి అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల నిర్వహన ఫలితాలు వెల్లడించే వరకు ప్రతీ అంశాన్ని స్వయం ప్రతిపత్తి గల ఎలక్షన్ కమిషన్ (ఈసీ) చూసుకుటుంది. స్వాతంత్రానికి ముందు ఒకటి రెండు పార్టీలు ఉన్నా.. ఆ తర్వాత రాష్ట్రాల్లో పార్టీల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కొన్ని నిబంధనలను తీసుకువచ్చింది. ఈసీ నిబంధనలకు లోబడి లేని పార్టీలను రద్దు చేస్తుంది. ఇది దేశంలో అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటుంది.ఈ నెల(ఆగస్ట్) లోనే దేశ వ్యాప్తంగా 334 రాజకీయ పార్టీలను రద్దు చేసిన ఈసీ తాజా మరో నిర్ణయం తీసుకుంది. తాజాగా మరోసారి 476 పార్టీలను రద్దు చేసినట్లు ప్రకటించి పార్టీలకు షాక్ ఇచ్చింది. అయితే ఇవన్నీ ఎన్నికల నిబంధనలకు లోబడి లేవని తెలిపింది. ఇటీవల బిహార్ ఓట్ల జాబితా నుంచి 65 లక్షలకు పైగా ఓట్లను తొలగించింది. దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ జాబితాను ఆగస్ట్ 1వ తేదీ రిలీజ్ చేసిన ఈసీ.. తుది జాబితాను సెప్టెంబర్ 30న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది.కేంద్ర ఎన్నికల సంఘం తొలగించిన పార్టీల్లో ఏపీ నుంచి 17, తెలంగాణ నుంచి 9 ఉన్నాయి. 2019లో ఎన్నికల సంఘం ఆయా పార్టీలకు కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఒక్క ఎన్నికలో అయినా పోటీ చేసి నియమితంగా ఓట్లను రాబట్టుకోవాలని సూచించింది. ఈ నిబంధన పరిధిలోకి రాని పార్టీలను ఈసీ తొలగించింది.

## ఒడిశా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్‌లో రూ.4600 కోట్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి

ఈ రోజు మరో నాలుగు ప్రతిపాదనలను ఆమోదించడంతో ఐఎస్ఎం ద్వారా ఆమోదం పొందిన ప్రాజెక్టుల మొత్తం సంఖ్య పదికి, మొత్తం పెట్టుబడులు 6 రాష్ట్రాల్లో రూ.1.60 లక్షల కోట్లకు చేరుకున్నాయి.టెలికాం, ఆటోమోటివ్, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్ వినియోగ వస్తువులు, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా ఆమోదం పొందిన నాలుగు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఆత్మనిర్భర్ భారత్‌కు గణనీయంగా తోడ్పడతాయి.ఎస్ఐసీసెమ్, త్రీడీ గ్లాస్ లను ఒడిశాలో నెలకొల్పుతారు. సీడీఐఎల్ పంజాబ్‌లో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్ఐపీ ఏర్పాటవుతుంది.

ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఇన్ఫో వ్యాలీలో సిలికాన్ కార్బయిడ్ (ఎస్ఐసీ) ఆధారిత కాంపౌండ్ సెమీ కండక్టర్ సమీకృత తయారీ కేంద్రాన్ని యూకేకి చెందిన క్లాస్-సిక్ వేఫర్ ఫ్యాబ్ లిమిటెడ్ సహకారంతో ఎస్ఐసీసెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే మొదటి వాణిజ్య కాంపౌండ్ తయారీ వ్యవస్థ అవుతుంది. సిలికాన్ కార్బయిడ్ పరికరాలను తయారు చేయాలని ఈ ప్రాజెక్టు ప్రతిపాదించింది. ఈ కాంపౌండ్ సెమీకండక్టర్ తయారీ వ్యవస్థకు ఏడాదికి 60,000 వేఫర్ల తయారీ, 96 మిలియన్ యూనిట్ల ప్యాకే జింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ప్రతిపాదిత ఉత్పత్తుల ను క్షిపణులు, రక్షణ పరికరాలు, విద్యుత్ వాహనాలు (ఈవీలు), రైల్వే, ఫాస్ట్ ఛార్జర్లు, డేటా సెంటర్ ర్యాకులు, వినియోగ వస్తువులు, సోలార్ పవర్ ఇన్వర్టర్లలో ఉపయోగిస్తారు.ఒడిశాలోని భువనేశ్వర్‌లో, ఇన్ఫో వ్యాలీలో సమీకృత అధునాతన ప్యాకేజింగ్, ఎంబెడెడ్ గ్లాస్ సబ్‌స్ట్రేట్ యూనిట్‌ను 3 డీ గ్లాస్ సొల్యూషన్స్ ఐఎన్‌సీ (త్రీడీజీఎస్) ఏర్పాటు చేస్తుంది. ఈ యూనిట్ అత్యంత ఆధునిక ప్యాకేజింగ్ సాంకేతికతను భారత్‌కు తీసుకువస్తుంది.

ఈ తయారీ కేంద్రంలో పాసివ్స్, సిలికాన్ బ్రిడ్జిలు ఉన్న గ్లాస్ ఇంటర్ పోజర్, త్రీడీ హెటిరోజీనస్ ఇంటిగ్రేషన్ (3డీహెచ్ఐ) మాడ్యూళ్లతో సహా వివిధ రకాల అత్యాధునిక సాంకేతికతలు ఉంటాయి. ఏడాదికి 69,600 గ్లాస్ ప్యానెల్ సబ్‌స్ట్రేట్స్, 50 మిలియన్ అసెంబుల్డ్ యూనిట్లు, 13,200 త్రీడీహెచ్ఐ మాడ్యూళ్లను తయారు చేసే సామర్థ్యం ఈ కేంద్రానికి ఉం టుంది. ప్రతిపాదిత ఉత్పత్తులను రక్షణ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, ఆర్ఎఫ్, ఆటోమేటివ్, ఫోటానిక్స్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ తదితరమైన వాటిలో ఉపయోగిస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో సెమీ కండక్టర్ తయారీ యూనిట్‌ను దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ సంస్థ సహకారంతో అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ (ఏఎస్ఐపీ) ఏర్పాటు చేస్తుంది. దీని వార్షిక సామర్థ్యం 96 మిలియన్ యూనిట్లు. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులను మొబైల్ ఫోన్లు, సెట్-టాప్ బాక్సులు, ఆటోమొబైల్ అప్లికేషన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు. పంజాబ్‌లోని మొహాలీలో తన ప్రత్యేక సెమీ కండక్టర్ తయారీ యూనిట్‌ను కాంటినెంటల్ డివైజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సీడీఐఎల్) విస్తరించనుంది.

సిలికాన్, సిలికాన్ కార్బయిడ్ ఉపయోగించి ఎంఓఎస్ఎఫ్ఈటీలు, ఐజీబీటీలు, షాట్కీ బైపాస్ డయోడ్లు, ట్రాన్సిస్టర్లు తరహా హై పవర్ డిస్క్రీట్ సెమీకండక్టర్ పరికరాలు ఇక్కడ తయారవుతాయి. ఇప్పటికే ఉన్న యూనిట్‌ను విస్తరించడం ద్వారా దీని వార్షిక సామర్థ్యం 158.38 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుంది. ప్రతిపాదిత యూనిట్లలో తయారు చేసే పరికరాలు ఈవీలు, వాటి చార్జింగ్ మౌలిక సదుపాయాలతో సహా ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, విద్యుత్ నిల్వ చేసే పరికరాలు, పారిశ్రామిక అప్లికేషన్లు, ప్రసార మౌలిక సదుపాయాల్లో ఉపయోగిస్తారు. దేశంలోనే మొట్టమొదటి వాణిజ్య కాంపౌండ్ తయారీ వ్యవస్థ, అత్యాధునిక గ్లాస్ ఆధారిత సబ్‌స్ట్రేట్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్‌తో సహా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టులతో దేశంలో సెమీ కండక్టర్ల వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుంది.278 విద్యా సంస్థలు, 72 అంకుర సంస్థలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు అంతర్జాతీయ స్థాయి చిప్ రూపకల్పన సామర్థ్యాలను దేశంలో విస్తరించేందుకు ఉపకరిస్తుంది.ఇప్పటికే 60,000 మందికి పైగా విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రయోజనాలను పొందారు.

### ఏపీకి సెమీ కండక్టర్ ప్రాజెక్టు - ప్రధానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు

రాష్ట్రానికి సెమీకండక్టర్ పరిశ్రమ కేటాయించిన ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. చిప్ ప్యాకేజింగ్‌తో బ్యాకెండ్ సెమీకండక్టర్ తయారీ సామ ర్థ్యం పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏపీలో పూర్తి ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు. మంత్రి నారా లోకేశ్ హర్షం : ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందని చెప్పారు. రాష్ట్రానికి ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన ఏపీఏసీటీ కో లిమిటెడ్‌తో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్స్, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని చెప్పారు. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదం చేస్తుందని లోకేశ్ పేర్కొన్నారు. నిత్య జీవితంలో వాడే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎల్ఈడీ టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు- ఇవన్నీ సులభం గా పనిచేయడానికి సెమీ కండక్టర్ టెక్నాలజీయే కీలకం. జర్మేనియం, సిలికాన్, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీ కండక్టర్‌లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్‌ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పని చేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీ కండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), నానో టెక్నాలజీ, 5జీ కమ్యూనికేషన్, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది.

## ఓట్ల చోరీపై ఇండియా ఫోరం వినూత్న నిరసన

మొదటిపేజీ తరువాయి

అయితే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం జీవించి ఉన్న అతి పెద్ద వయస్కురాలు యుకెకి చెందిన ఎథెల్ కాటర్‌హామ్ (115) అని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మింతా దేవి మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకున్నారని కాంగ్రెస్ సభ్యులు మాణికం ఠాగూర్ తెలిపారు. ఆమె వయస్సు 124 సంవత్సరాలుగా పేర్కొన్నారని, ఇటువంటి మోసాలపై చర్చ జరపాలని కోరుకుంటున్నామని అన్నారు. ఎన్నికల సంఘం (ఇసి) బిజెపికి అనుకూలంగా మారడంతో ఓటర్ల జాబితా పూర్తిగా ఇటువంటి మోసాలతో నిండి ఉందని మండిపడ్డారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కి వ్యతిరేకంగా గత 15రోజులుగా ఇండియా ఫోరం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపడుతోంది.

## ఆ ఖైదీలను వెంటనే విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి

దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తైన దోషులను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని సుప్రీం ఆదేశించింది.

ఇది ఎలాంటి ప్రవర్తన?- సుప్రీం ఆగ్రహం

ఈ ఏడాది మార్చిలో తన 20 ఏళ్ల శిక్షాకాలం పూర్తి అయ్యిందని పెహల్వాన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ విషయంపై తదుపరి నిర్ణయం తీసుకునే వరకు ఆయన్ని మూడు నెలల పాటు తాత్కాలికంగా విడుదల చేసింది. అయితే జులై 29న సుప్రీం కోర్టు ఆయన్ని విడుదలకు చేయాలని ఆదేశించింది. కానీ శిక్షా సమీక్షా బోర్డు ఆయన్ని ప్రవర్తనను కారణంగా చూపుతూ అడ్డుకుంది. దీంతో ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ "ఇది ఎలాంటి ప్రవర్తన?" అని ప్రశ్నించింది.

ఇదిలా ఉండగా దిల్లీ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ అర్చన పాఠక్ దవే వాదిస్తూ, 20 ఏళ్ల జైలు శిక్ష పూర్తైన తర్వాతనే అతను విడుదలకు అర్హుడని పేర్కొన్నారు. జీవితఖైదు శిక్ష కొనసాగుతుందని తెలిపారు. అయితే పెహల్వాన్ తరఫున సీనియర్ అడ్వొకేట్ సిద్ధార్థ్ మృదుల్ వాదిస్తూ, కోర్టు విధించిన శిక్ష గడువు మార్చి 9తో ముగిసిందని, దాని తర్వాత ఖైదీని జైలులో ఉంచడం చట్ట విరుద్ధమని అన్నారు.

## ఆధార్‌ను ప్రామాణిక పత్రంగా భావించలేం

మొదటిపేజీ తరువాయి

వీరందరిపై సరైన విచారణ చేపట్టకుండానే మరణాలు, వలస పేరిట తొలగించారని అన్నారు. ఎలాంటి సర్వే చేపట్టలేదని ఈసీ సైతం అఫిడవిట్ దాఖలు చేసిందని బెంచ్‌కు చెప్పారు.ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ చెప్పిందని, కానీ వారు బతికే ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో ఘటనలో బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని కోర్టుకు చెప్పారు. అయితే ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ ధర్మాసనానికి విన్నవించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని, ప్రస్తుతం విడుదు చేసింది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని అన్నారు.ఈ క్రమంలోనే స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు? గతంలో నమోదైన మరణాల సంఖ్య ఎంత? ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య ఎంత? వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పింది.బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సుప్రీం కోర్టు పేర్కొంది. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది.కాగా, బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తవ్వగా ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఈ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనుంది. ఈ క్రమంలోనే ఈసీ తీరుపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

### పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఇసికి లేదు : పిటిషనర్లు

న్యూఢిల్లీ : పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఎన్నికల సంఘం(ఇసి)కి లేదని పిటిషనర్లు వాదించారు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం (ఇసి) చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా పిటిషనర్లు ఎస్ఐఆర్ రాజ్యాంగ ప్రాతిపదికను ప్రశ్నించారు. పౌరసత్వాన్ని నిరూపించేందుకు ఆధార్, ఓటర్ కార్డ్ మినహా డిమాండ్ చేసిన ఇతర పత్రాలపై నిర్ణయం తీసుకునే అధికారం ఇసికి లేదని వాదించారు. పౌరసత్వం భారత ప్రభుత్వానికి ముఖ్యంగా కేంద్ర హోంశాఖ అధికార పరిధి కిందకు వస్తుందని వాదించారు. పౌరసత్వాన్ని నిర్ణయించడానికి ఆధార్ సరిపోదని ఇసి చెబుతోందని, కానీ పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని, ఓటర్ల గుర్తింపును మాత్రమే నిర్ధారించాల్సి వుందని కోర్టు పేర్కొంది.

## తెలంగాణ అప్పులు బయటపెట్టిన కేంద్రం

న్యూఢిల్లీ:మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం.. దశాబ్ద కాలంలోనే భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లోక్‌సభలో వెల్లడైన వివరాల ప్రకారం.. 2024 మార్చి 31 నాటికి రాష్ట్ర అప్పులు ఏకంగా రూ.3,50, 520.39 కోట్లకు చేరుకున్నాయి. ఈ పరిస్థితి రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలకు దారితీస్తోంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఆర్థిక సంవత్సరం 2014-15లో రాష్ట్ర అప్పులు కేవలం రూ.69,603.87 కోట్లుగా ఉన్నాయి. కానీ, 2023-24 నాటికి ఈ అప్పులు ఐదు రెట్లు పెరిగి రూ.3, 14,545 కోట్లకు చేరుకున్నాయి. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఈ అప్పుల పెరుగుదల జరిగిందని, దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో తీసుకున్న అప్పుల వినియోగం, పారదర్శకతపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.అప్పులతో పాటు రాష్ట్ర ఆస్తులు కూడా పెరిగాయనేది వాస్తవం. 2014-15లో రూ.83,142.68 కోట్లుగా ఉన్న ఆస్తుల విలువ 2023-24 నాటికి రూ.4,15, 099.69 కోట్లకు చేరింది. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వల్ల ఇది సాధ్యమైంది. అయితే, అప్పుల పెరుగుదల వేగంతో పోలిస్తే ఆస్తుల పెరుగుదల నిష్పత్తి ఆందోళనకరంగా ఉంది. ఇది ఆర్థిక స్థిరత్వంపై సందేహాలను రేకెత్తిస్తోంది.పెరిగిన అప్పులను తిరిగి చెల్లించాల్సిన భారం, వాటిపై వడ్డీలు భవిష్యత్తులో రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కఠినమైన ఆర్థిక నియంత్రణలు పాటించాలి. ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు, అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలి. ముఖ్యంగా, అప్పులను ఉత్పాదక రంగాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే ప్రాజెక్టుల్లో మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టే అవకాశం ఉంటుంది. లేకపోతే, అప్పుల భారం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉంది. కేంద్రం వెల్లడించిన ఈ గణాంకాలు తెలంగాణ ఆర్థిక స్థితిపై కొత్త చర్చలకు తెరలేపాయి. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం అప్పుల నిర్వహణలో ఎలాంటి విధానాలను అనుసరిస్తుందో వేచి చూడాలి. మొత్తానికి, కేంద్రం వెల్లడి చేసిన ఈ గణాంకాలు తెలంగాణ ఆర్థిక స్థితిగతులపై రాజకీయ, ప్రజాస్వామ్య వర్గాల్లో కొత్త చర్చలకు దారితీశాయి. అప్పుల నిర్వహణలో భవిష్యత్ దిశ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి కీలకమవుతుంది.



## మానవత్వంతో స్పందించాలి:డాక్టర్ కందుల నాగరాజు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నిరుపేదలకు, నిరాశ్రయులకు మానవత్వ స్పందించి వారికి సహాయం చేసేందుకు పలువురు ముందుకు రావాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు.అల్లిపురం నేరెళ్ల కోనేరు లో గల తన కార్యాలయంలోపుష్పవతి అయిన ఇద్దరు అమ్మాయిలకు వెండి పట్టీలు, పట్టు వస్త్రాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే లక్ష్యంగా తాను ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.దీనిలో భాగంగా 35 వ వార్డు పండగ వీధికి చెందిన చరిస్మాకు, 34 వ వార్డు భూపేష్ నగర్కు చెందిన తేజశ్రీ కి వెండి పట్టీలు, పట్టు బట్టలు అందజేయడం జరిగింది అన్నారు.

రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా తన సేవలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు.32 వ వార్డు మాత్రమే కాకుండా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో గల అన్ని ప్రాంతాల ప్రజలకు వారికి అవసరమైన మేరకు తన సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకు వెళుతున్నట్లు వెల్లడించారు.ఇటు వార్డు పురోభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తన సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం.శాలివాహన, సిపిఐ బుజ్జి, జానకి, కుమారి, కేదార్నాథ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావు మృతికి సంతాపం తెలిపిన ప్రియాంక దండి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



అగనంపూడి ప్రాంతానికి చెందిన టి.అప్పారావు సిఐసిసిపి విభాగంలో అన్ స్కిల్డ్ కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎత్తు నుంచి కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో తోటి కార్మికులు అతనిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం తాడి అప్పారావు(54) మృతి చెందాడు, ఆయన కుటుంబాన్ని స్టీల్ ప్లాంట్ కార్మికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అప్పారావు కుటుంబాన్ని కలిసి ఓదార్చరు, మృతునికి సంతాపం తెలియజేసారు. స్టీల్ ప్లాంట్ తరచు ప్రమాదాలు జరగడం దురదృష్టకరమని, కార్మికుల భద్రత యాజమాన్యం గాలికి వదిలేసిందని, వారి నిర్లక్ష్యం వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయాని ఆమె విమర్శించారు.

## 13న జరిగే జిల్లా యస్.సి విభాగం విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి..

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే విశాఖ జిల్లా యస్.సి విభాగం విస్తృతస్థాయి సమావేశంను విజయవంతం చేయాలని విశాఖపట్నంజిల్లా అధ్యక్షులు కె.కె.రాజు పిలుపునిచ్చారు..ఈ మేరకు ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ పరిశీలకులుకదిరి బాబురావు తో కలిసి యస్.సి సెల్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి కేబినెట్ మరియు నామినేట్ పదవులలో యస్.సిలకు సముచిత స్థానం కల్పించారు అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సాగర్ నగర్ ఇస్కాన్లో ఘనంగా జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు.

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



తమ దేవాలయంలో ఈ నెల 15, 16, 17 తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నిర్వహిస్తామని సాగర్ నగర్ ఇస్కాన్ శ్రీకృష్ణ దేవాలయం అధ్యక్షుడు సాంబదాస్ ప్రభు తెలిపారు. ఈ మేరకు నగరంలోని దసపల్ల ఎక్జిక్యూటివ్ కోర్ట్ హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సోలో డ్యాన్స్ పోటీలు, సాయంత్రం 5 గంటల నుంచి మాయాపూర్ భక్త బృందం వారి భజన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు కృష్ణ లీల తెలుగు ప్రవచనం తరువాత రాత్రి 6.30 కి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. అలాగే 16వ తేదీ మరియు 17వ తేదీల్లో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తా మన్నారు. భక్తులకు మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. ఈ ఉత్సవాల్లో శ్రీ రాధా కృష్ణుల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుం దన్నారు. ఈ మీడియా సమావేశంలో శ్రీకృష్ణాష్టమి ఫెస్టివల్ కోఆర్డినేటర్ మాతాజీ డాక్టర్ నితాయి సేవిని, ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

ప్రజా భూమి బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారిమఠం స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ డియల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థి విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన కొరకై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చేత నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ వారిచే మ్రింగించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ముడియం గురు స్వప్న మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తీసుకోవాలని నులిపురుగుల ద్వారా వ్యక్తులలో ఎదుగుదలలో ఆటంకం ఏర్పడడం అధిక రక్తహీనత ఆకలి మందగించడం శరీరం నీరసం ఆందోళన కలగడం అధిక విరోచనాలు వాంతులు కావడం జరుగుతుందని సరైన అభివృద్ధి జరగదని ఇవి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చేతులు గోళ్లను శుభ్రం చేసుకోవడం స్వచ్ఛమైన శుభ్రంగా ఉన్న మంచినీటిని సేవించడం శుభ్రంగా ఉన్న ఆహారం సేవించడం ఆహారాన్ని ఎప్పుడు కప్పి ఉంచడం కూరగాయలను ఆకుకూరలను శుభ్రమైన నీటితో శుభ్రం చేసి వాడడం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బయట ప్రదేశాల్లో తిరిగే సమయంలో పాదాలకు సురక్షితమైనటువంటి చెప్పులను వేసుకోవడం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మి ,నరసమ్మ, కళాశాల అధ్యాపకులు బాలసుబ్బయ్య శారద, వీరలక్ష్మి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## పేదలకు అన్నసమారాధన..అన్నసమారాధన చేస్తున్న కళ్ళే నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



45నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..మాంసా రుచులతో ఆహా అనిపించే వంటకాలలతో ప్రతి నెల పేదలకుఅన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్న స్వర్గీయ కళ్ళే లలితకుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని పలువురు ప్రార్ధనలు చేస్తున్నారు. స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమై 45నెలలు గడుస్తున్నా... ప్రతి నెల కళ్ళే జ్ఞాపకార్థం పేదలకు మంచి రుచుల వంటకాలతో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు నిర్వహిస్తున్నారు.అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో మంగళవారం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 45నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణా మహిళా ఆర్థిక జీవనానికి దోహదం

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కుట్టు శిక్షణ మహిళల ఆర్థిక జీవనానికి ఎంతో దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలో రహమత్ పురం కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో 144 మంది మహిళలు 90 రోజులు పూర్తి చేసుకొన్న సందర్బంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్లను దాదాపుగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రహమత్ పురంలో ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు 90 రోజులు పూర్తి చేసుకున్నారని, త్వరలోనే కుట్టు మిషన్లతో పాటు సర్టిఫికెట్లను ఎంఎల్ఏ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు, ఉపాధి కల్పన జరిగి కుటుంబ ఆదాయం, మహిళల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ ఆదిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వార్డు ఇంచార్జ్ ఇలియాజ్, టీడీపీ నాయకులు, శ్రీనివాస్ నాయుడు, షఫీవుల్లా, షఫీ, ఏజాజ్, అబ్దుల్లా, నూరుల్లా, మరదల్ రషీద్, టీఎంసీ గంగులయ్య, మెప్మా సీఓలు, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఆర్ఎంపీ క్లినిక్ సీజ్ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి లోని కంచి సముద్రం రహదారిలో అనధికారికంగా నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫై రోజ్ బేగం మంగళవారం సీజ్ చేశారు. ఆర్ఎంపి క్లినిక్ పై డిఎంహెచ్వోకు పలువురు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో లేపాక్షి కి విచ్చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ నేరుగా అధికారులతో కలిసి ప్రైవేట్ క్లినిక్ ను చేరుకున్నారు. ఆర్ఎంపీ కి సంబంధించిన సర్టిఫికెట్లను సంబంధిత మహిళను విచారించారు. ఎలాంటి సర్టిఫికెట్లు చూపించకపోవడంతో డిఎంహెచ్వో క్లినిక్ కు తాళం వేయాలని లేపాక్షి పిహెచ్సి వైద్యాధికారి వెంకట చిరంజీవిని ఆదేశించారు. దీంతో వైద్యాధికారి వెంకట చిరంజీవి, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యంలు క్లినిక్ కు తాళం వేశారు.

## రాష్ట్రంలో అరాచక పాలన.

### హిందూపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్.

ప్రజా భూమి, లేపాక్షి



:రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని వైకాపా హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జి దీపిక పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోడిపల్లిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఇంటింటా బాబు ప్రజలను మోసగిస్తున్న తీరును వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. తెలుగుదేశం పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ నిసార్ అహ్మద్, వైస్ ఎంపీపీ ఆంజన రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

## విలేకర్లు రాసిన వార్తలు మనం పాజిటివ్ గా తీసుకోవాలి

**మన విధినిర్వహణలో వారి అనుభవ పూర్వకమైన సలహాలు సూచనలు ఉపయుక్తంగా ఉంటాయి**

**సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ రాసిన లి"రమణీయం" సమాజానికి కరదీపిక**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ రాసిన రమణీయం గ్రంథం సమాజానికి కరదీపిక లాంటిదని విజయవాడ వెస్ట్ డివిజన్ ఏ సీ పి దుర్గారావు అన్నారు. అలాగే విలేకరులు రాసిన వార్తల్లో అంశాలను పాజిటివ్ గా తీసుకోవాలని వారిచ్చే అనుభ పూర్వకమైన సలహాలు సూచనలు మనకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆయన అన్నారు. యేమినేని వెంకట రమణ రచించిన "రమణీయం" గ్రంథం ఇటీవలే కే బి ఎన్ కళాశాల గ్రంధాలయం రీడింగ్ హాల్లో ఆవిష్కరించిన విషయం తెల్సిందే. కాగా తన గ్రంధాన్ని రచయిత యేమినేని వెస్ట్ డివిజన్ పరిధిలోని పోలీసు స్టేషన్లు సి ఐ లు ,సిబ్బందిని మర్యాద పూర్వకంగా కలిసి అందించారు. ఈ క్రమంలో తొలుత వెస్ట్ డివిజన్ ఏ సీ పీ దుర్గారావు అందించారు. అదే సమయంలో వెస్ట్ డివిజన్ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన ట్రైనీ ఎస్ ఐ లు సమక్షంలో ఏ సి పి దుర్గారావు రచయిత యేమినేని ని శాలువాతో సత్కరించి రచయిత ను అభినందించారు. ఈ సందర్భంగా ఏ సి పి ట్రైనీ ఎస్ ఐ లకు పై సూచనలు చేశారు. వన్ టౌన్ సి ఐ జి గురు ప్రకాష్, కొత్తపేట సి ఐ ఎస్ చిన కొండలరావు, భవానిపురం సి ఐ ఉమామహేశ్వరరావు, ఎస్ ఐ ,ఏ ఎస్ ఐ, పోలీసు సిబ్బందికి రచయిత యేమినేని తాను రాసిన రమణీయం గ్రంధాన్ని అందించారు

## టిడిపితోనే అన్ని వర్గాల సంక్షేమం

-అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

-హిందూపురం రూరల్ విస్తృతస్థాయి సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ హిందూపురం నియోజకవర్గం పావులూరి శ్రీనివాసరావు, శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజినప్ప లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏఎంఎస్ ఫంక్షన్ హాలు లో హిందూపురం మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము అధ్యక్షతన హిందూపురం రూరల్ మండలం టిడిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు ఒక్క కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. ఇందుకోసం టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈనెల 15వ తేదీన సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

హిందూపురం రూరల్ మండలంలో ఇంటింటికి తెలుగుదేశం రిజిస్ట్రేషన్ వందశాతం దాదాపు 20 బూత్ లలో పూర్తి చేసిన బూత్ ఇంచార్జిలను ఈ సందర్భంగా సన్మానించారు. అదే విధంగా హిందూపురం రూరల్ మండలం నూతన తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థలైన తెలుగు యువత, బిసి సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్, రైతు విభాగం, మహిళ విభాగం కమిటీలను పూర్తి చేసినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పనిసరిగా ఎమ్మెల్యే బాలకృష్ణ నుండి గుర్తింపు లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్ కుమార్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు అరుణాచలరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, సర్పంచ్ లు మంజు, చక్కిరప్ప, హనుమంత రాయుడు, శ్రీరాములు, నారాయణ రెడ్డి, ప్రదీప్, ఐటీడీపి అధ్యక్షులు రామాంజి, మాజీ ఎంపిటీసీలు అంజి, ఆంజనేయులు, ప్రకాష్, రామకృష్ణ, శంకర్, బాబు రెడ్డి, వేణు, వీరన్నారాయణరెడ్డి, అంజి, నాగరాజు, అంజిన్ రెడ్డి, టీజీ నాగరాజు, ఉమశంకర్ రెడ్డి, ముస్తఫా, వెంకట్రామ్ రెడ్డి మరియు హిందూపురం రూరల్ మండలం టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒరిజినల్ పాస్ పుస్తకాలు పోయినవి

**ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, స్వర్ణ వారి గూడెం పంచాయతీ గ్రామ కాపురస్తుడు కాకర్ల ధర్మరాజు తండ్రి అచ్చయ్య వయసు 47 సంవత్సరాలు, వ్యవసాయం , ఆర్ఎస్ నెంబర్ 191 - 1, ఎల్ పి నెంబర్ 750 తాలూకా 3.435 సెంట్లు, ఖాతా నెంబర్ 580 గల ఒరిజినల్ పాస్ పుస్తకాలు జిరాక్స్ సెంటర్ కు వెళ్లి వస్తూ ఉండగా పోయినాయి. ఎవరికైనా దొరికినట్లైతే ఈ క్రింది ఫోన్ నెంబర్ కి అందించగలరు.**

**లాయర్ బి నాగేంద్ర కుమార్ బి ఎ.బిఎల్**

**ఫోన్ నెంబర్, 9440314862.**

## బెల్ట్ షాపు నిర్వాహకురాలు అరెస్ట్



ప్రజా భూమి, జీలుగుమిల్లి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ,ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్త ల ప్రకారం జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల , జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న ఒక మహిళ ను అదుపులోనికి తీసుకుని ఆమె వద్ద నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినామని మరియు గ్రామంలో అక్రమ మద్యం అమ్మకములు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేసినామని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు. ఈ దాడులలో ఎసై ఎస్ ఎన్ ఎస్ సుబ్రమణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జీసస్ స్కూల్లో ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ



ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోట మండలం తడికలపూడి లోని జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు ప్రిన్సిపల్ యోహాను బాబు తెలిపారు.జీర్ణక్రియ మెరుగుపరచడానికి కడుపులో నులిపురుగులు నివారణకు ఈ మాత్రలు పంపిణీ చేసినట్లు కరస్పాండెంట్ రాంబాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు, ప్రిన్సిపల్ యోహాను బాబు, మణికుమార్, సీత, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా యస్సి సెల్ విస్తృత స్థాయి సమావేశం కు తరలి వెళ్లిన నాయకులు

ప్రజాభూమి, కామవరపుకోట



ఏలూరు లో సుఖీభవ కాన్ఫిరెన్స్ హాల్ లో జరిగే ఏలూరు జిల్లా యస్సి సెల్ విస్తృత స్థాయి సమావేశనికి చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు 10 కార్లు తో వెళుతున్న వైసీపీ దళిత నాయుకులు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కామవరపుకోట మండల వైసీపీ కన్వీనర్ రాయంకుల సత్యనారాయణఈ కార్యక్రమం లో పాల్గొన్న కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్, మండల వైసీపీ సీనియర్ దళిత నాయుకులు, మాజీ సర్పంచ్ కనెకెళ్లి యేసుపాదం, వాసే ఆనంద్, మద్ది రామయ్య, అందుగుల జాన్, బిరుదుగడ్ల మోహన్, మానుకొండ సునీల్,సిరిశెట్టి సిద్దిరాజు, నాగార్జున, మేదంకి రమేష్, గుమ్మల్ల శ్రీను, మానుకొండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగినఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణీంద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని పరిశుభ్రత పాటించాలని చెప్పారు చేతి గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకుని వాటిలోకి మలినాలు చేరకుండా జాగ్రత్త పడాలని సూచించారు. భోజనానికి ముందు, తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగడం, వేడిగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఆహారం పైన ఎప్పుడు మూతలు పెట్టుకొని ఈగల వాడకుండా జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాకే అక్కులన్న, సీనియర్ అధ్యాపకులు మర్రి వెంకటేశ్వరరావు ఇతర అధ్యాపకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ్ అభియాన్ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం,



స్వాతంత్య పోరాటంలో అసువులు బాసిన వీరులను తలచుకుంటూ ,దేశ సమైక్యతను చాటే విధంగా బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో మంగళవారం లింగంపర్తి గ్రామం లో స్థానిక హై స్కూల్ నుండి నంది సెంటర్ వరకు విద్యార్థులు,బీజేపీ నాయకులు మువ్వన్నెల జెండాలతో ర్యాలీ నిర్వహించి వందేమాతరం, భారత మాత నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి,ప్రత్తిపాడు నియోజక వర్గ ఇంచార్జీ కుండల సాయి కుమార్ యాదవ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఏడిద కృష్ణ పాల్గొని దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఈ నెల 14,15 తేదీలలో ఆవిష్కరించి దేశ భక్తిని, జాతి సమైక్యతను చాటాలని కోరారు.తిరంగా యాత్ర ఇంచార్జి గట్టిం వెంకట రమణ,థామస్, ఏలేశ్వరం మండల బీజేపీ ఇంచార్జీ ఏనుగు ధర్మరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి లోవ రాజు,యువ మోర్చ మండల అధ్యక్షులు గరికి నాగు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి డి .ఆర్. సి.ఎడిఏ యస్.అశోక్ రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు



రైతులు వ్యవసాయ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వనరుల శాఖ డి ఆర్ సి ఏడిఏ అధికా రి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వి.రాఘవాపురం లో వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగు తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ అధికారుల ద్వారా పథకాల గురించి తెలుసుకొని వాటిని సద్విని చేసుకోవాలని అన్నారు.ప్రతి రైతు విత్తనాలు సాగు చేసేటప్పుడు ట్రయికోడెర్మా విరిడీ తో విత్తన శుద్ధి చేసుకోవాలి అన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన అన్ని పంటలను రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు.అలాగే ప్రధానమంత్రి పసల్ బీమాకు సంబంధించి రైతులు ప్రీమియం డబ్బులు చెల్లించాలి అన్నారు.సకాలంలో ప్రతి రైతు పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.తదుపరి గ్రామంలో పకృతి వ్యవసాయ పద్దతుల గురించి వివరించారు.రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి అన్ని పథకాల గురించి అవగాహన పొందాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రెడ్డి భాష, కన్నా, ఆత్మ బిటియం,ఏటీఎం, పకృతి వ్యవసాయ సిబ్బంది.రైతు తదితరులు పాల్గొన్నారు.

## వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ " కార్యక్రమానికి ప్రోత్సాహం

**వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ " ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్రాల ప్రోత్సాహం.**

**మార్కెటింగ్, బ్రాండింగ్ లలో యువత, మహిళలకు ఉచిత శిక్షణ.**

ప్రజాభూమి ఏలూరుప్రతినిధి.




"వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ ' ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీ జితిన్ ప్రసాద తెలిపారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు.%ణాఋా% ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు "డిజిటల్ ODOP గిఫ్ట్ క్యాటలాగ్" ప్రవేశపెట్టామని, ఇందులో 1000కి పైగా ఉత్పత్తులు లభిస్తాయని, వాటిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఏటికొప్పాక బొమ్మలు, ధర్మవరం చీరలు వంటివి ఉన్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు PM Ekta Malls పేరుతో నిర్మాణాలు చేపట్టామని, ఇందులో భాగంగా విశాఖపట్నంలో 5 ఎకరాల్లో పీఎం ఏక్తా మాల్ నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ?172 కోట్లతో సమర్పించిన డీపీఆర్ ను DPIIT ఆమోదించిందని, నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయని, ఈ ప్రాజెక్ట్ మే 2026 నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉందని కేంద్ర మంత్రి చెప్పారు.?%ణాఋా% ఉత్పత్తుల ప్రోత్సాహంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాల్లో మొత్తం 99 ఉత్పత్తులను (23 ప్రాథమిక, 19 ద్వితీయ, 13 తృతీయ, 18 ఇతర వర్గాలు) గుర్తించడం జరిగిందని, ఇందులో వ్యవసాయరంగం నుంచి 7, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి 5, హస్తకళలకు సంబంధించి 29, చేనేత నుంచి 32, తయారీ రంగం నుంచి 6, సముద్ర ఆధారిత ఉత్పత్తులు 3, ఇతర రంగాల నుంచి మరో మూడు ఉత్పత్తులను గుర్తించడం జరిగింది. ఈ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం DPIIT నుంచి ప్రత్యేక సాయం అందించే ఏర్పాటు ఏదీ లేదని, రాష్ట్ర ప్రభుత్వమే దీనిపై బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల సామర్థ్యాన్ని పెంచేందుకు తగిన సౌకర్య కేంద్రాలు, పరీక్షా ప్రయోగశాలలు, ప్యాకేజింగ్ యూనిట్లు, డిజైన్ కేంద్రాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టారు. %ణాఋా% ఉత్పత్తుల విక్రయాల పెంపు కోసం ప్రభుత్వ కార్యాలయాలు, %మీవీజు%లు, వ్యాపారవేత్తలకు (ప్రత్యేకించి యువత, మహిళలకు) శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సామర్థ్యాభివృద్ధి శిబిరాలు నిర్వహించారు. వీటిలో మార్కెటింగ్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యత ప్రమాణాలపై శిక్షణ ఇవ్వబడుతోంది. ఈ చర్యలతో విక్రయాలు పెరుగుతున్నాయని, ఈ ఉత్పత్తులు లేపాక్షి, ఆప్కో లకు చెందిన ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ లలో కూడా అందుబాటులో ఉన్నాయని కేంద్ర మంత్రి ప్రసాద తెలిపారు.

## నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం.ఆల్బెండజోల్ తో నులిపురుగుల నివారణ.

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం పొందుతారని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఏలూరులో విద్యార్థిని,విద్యార్థులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మంగళవారం మాత్రలు తీసుకోని వారికి ఈ నెల 18వ తేదీన మాఫ్ ఆఫ్ కార్యక్రమం ద్వారా మాత్రలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు శారీరక మానసిక ఎదుగుదలకు అడ్డంకిగా మారిన నులిపురుగులకు నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. పిల్లల కడుపులో నులిపురుగులు చేరి రక్తహీనత, ఆకలి మందగించడం, బరువు తగ్గటం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడంతో కడుపులో నులిపురుగులు నశించి పోయి ఆరోగ్యవంతమైన జీవనానికి దోహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, ఎన్టీఆర్ వైద్య సేవ డిసి డి.రాజీవ్,సర్వ శిక్ష అభియాన్ ఏపిసి డా.కె. పంకజ్ కుమార్,జిల్లా ఐసిడియస్ అధికారి పి.శారద, పివో కె.నరేంద్ర కృష్ణ,నోడల్ ఆఫీసరు వి.వేణు, ప్రోగ్రాం ఆఫీసరు డా.శిరీష, సిడిపివో ఏ.సత్యవతి, పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలను నా దృష్టికి తీసుకుని రండి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



నియోజకవర్గంలోని సమస్యలను తక్షణం మీరందరూ స్పందించి నా దృష్టికి తీసుకుని రావాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.

పోలవరం నియోజకవర్గంలోని జనసేన మండల అధ్యక్షులతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలు, ప్రతి మండలంలో జరుగుతున్న పార్టీ కార్యకలాపాల ప్రగతి, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ చర్యలు విస్తృతంగా చర్చించారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మండల అధ్యక్షులకు తమ పరిధిలో పార్టీ విస్తరణకు కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తెచ్చే పనిలో ఉన్నామని తెలిపారు.అలాగే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై సమీక్షిస్తూ, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తోందని అన్నారు. ప్రతి మండల అధ్యక్షుడు స్థానిక సమస్యలను క్రమం తప్పకుండా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.సమావేశం చివర్లో మండల అధ్యక్షులు తమ మండలాల్లో ప్రజల నుండి అందిన సమస్యలు, అభ్యర్థనలు వివరించగా, ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

## భారతదేశ ప్రజల ఐక్యత చాటేదే తిరంగ యాత్ర: బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి




భారతదేశ ప్రజల ఐక్యతను ప్రపంచ దేశాలకు సాటి చెప్పేది హర్ ఘర్ తెరంగ్ యాత్ర అని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు, కూటమి నాయకులు గ్రామస్తులు తో కలిసి జాతీయ జెండాలతో తిరంగా యాత్రను అంబేద్కర్ విగ్రహం వరకు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, జిల్లా నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉగ్రముకలు పెహల్గామ్ లో ప్రవేశించి హిందువులపై దాడి చేసిన సంఘటన తీవ్ర బాధాకరమని అన్నారు. ఆ దాడికి ప్రతిదాడిగా మోదీ నాయకత్వంలో ఆపరేషన్స్ సింధూర్ నిర్వహించి పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పామని పేర్కొన్నారు. భారతదేశమంతా ఐక్యతతో ఉందని సాటి చెప్పేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భారత దేశ ప్రజలు అన్నివేళలా కలిసి ఉంటారని గతంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు రుజువు చేసినట్లు వెల్లడించారు. భారతదేశ ప్రధాని మోదీ నాయకత్వంలో తిరంగ్ యాత్ర ఒక ఉద్యమంలా సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఈ యాత్రలో పాల్గొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మణ్ , బిజెపి సీనియర్ నాయకులు రేపాక గోపాలరావు, కోరుకొండ సూరిబాబు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బుగ్గల శివరా, ఉడ శ్రీనివాస్, ఉడ బాలు ,క ళాశాల లెక్చరర్స్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నులిమిద్దాం

**ఐ సి డి ఎస్కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ .లక్ష్మి**

ప్రజా భూమి, జగ్గంపేట



జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 182 అంగన్వాడీ కేంద్రం లలో ఉన్న చిన్నారులు 1 సం. నుండి 5 సం ల వయసు కలిగిన బాల బాలికలకు అల్బండోజల్ 400 m.g మాత్రలను వేయడం జరిగింది.అందులో భాగంగా ఈరోజు జగ్గంపేట స్థానిక శెట్టిబలిజ పేట అంగన్వాడీ కేంద్రం లో తల్లులులకు సమావేశం సీడీపీఓ . పూర్ణిమ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లలు రక్తహీనత, పోషకహర లోపం, ఆకలి మందగించడం, నీరసం, కడుపు నొప్పి, వికారం, వాంతులు కలిగి ఉంటారు అని, వీటిని నిరోధించాలంటే డీవార్మింగ్ తో పాటు తల్లి దండ్రులు లు కొన్ని జాగ్రత్తలు



తీసుకోవాలని చేతి గోళ్ళను చిన్నవిగా కట్ చేసుకోవాలని చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి,కాచి చల్లార్చిన నీటిని తాగాలి, వండిన ఆహారం మూతలు పెట్టాలి,కూరగాయలు, పండ్లను శుభ్రం గా కడగాలి ఏదైనా తిన్న తరువాత టాయిలెట్ వాడిన తరువాత చేతులు సబ్బు తో శుభ్రం గా కడగాలి, పరిసరాలు పరిశుభ్రం గా ఉంచాలని అన్నారు, అంగన్వాడీ చిన్నారుల 1-3 సం ల పిల్లలకు ఆల్బండోజల్ 400 mg సగం ముక్క స్పూన్ తో పౌడర్ చేసి చిన్నారులకు తినిపించారు 3-5 సం పిల్లలు ఒక మాత్ర చెప్పరించి మింగాలని సూచించారు. కేంద్రంలో ఉన్న చిన్నారు లు అందరికి ఇవ్వడం జరిగింది. పిల్లల నమిలి తినాలని సరిగా నమలకపోతే తక్కువ ప్రభావంతంగా పని చేస్తాయని అన్నారు. ఈరోజు అనారోగ్యం కారణం గా మాత్రలు వేయని చిన్నారులకి ఆగస్టు 20 నా మాప్ అప్ డే రోజు వెయ్యాలని అంగన్వాడీ కార్యకర్తలు కు సూచించారు. ఈ కార్యక్రమం లో సూపరవైజర్ సునీత, అంగన్వాడీ టీచర్ సీత, చెల్లయమ్మ, ఆయాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఎంపీపీ తోట రవి

ప్రజా భూమి కిర్లంపూడి



19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తీసుకోవాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి సూచించారు.జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కిర్లంపూడిలో శివాలయం వీధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీపీ తోట రవి చేతుల మీదుగా కూటమి నేతల సమక్షంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని,తద్వారా చిన్న పిల్లల్లో పెరిగే నులి పురుగులను నివారించవచ్చని సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బాలల ఆరోగ్య సంరక్షణా బాధ్యత మనమందరం తీసుకోవాలని తెలియజేశారు.కూటమి నాయకులు గుడాల రాంబాబు,కాళ్ల వెంకటేష్ మాట్లాడుతూ వేడిగా ఉన్న ఆహారాన్నే భుజించాలని,తినే ముందు తప్పకుండా పరిశుభ్రంగా చేతులు కడుక్కోని తినాలని,పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి రాంబాబు నాయక్,ఎఎన్ఎం దేవి, పాఠశాల అధ్యాపకులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ త్వరగా కోలుకోవాలని కోరుతూ మహిళలు పూజలు

ప్రజా భూమి రౌతులపూడి



మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని రౌతులపూడి మండలం గిడజం గ్రామంలో ఆంజనేయస్వామికి వైసిపి నాయకులు పూజలు నిర్వహించారు. అదే గ్రామంలో గ్రామ దేవత ముసలమ్మ తల్లి కి మహిళలు భక్తిశ్రద్ధలతో లలిత పారాయణం చేసి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుణ్యమంతుల లోవదొర, సుంకర రామచంద్రరావు, రౌతు మూల వెంకట రమణ, దాసరి సూర్యనారాయణ, బండారు బైరాగి, తంటపురెడ్డి జయలక్ష్మి, ఇజ్జపు నందిని, ఇజ్జపు మంజు,ఇజ్జపు చిన్నారి, తంటపు రెడ్డి జయశ్రీ, గొర్లి పాపయమ్మ, సుంకర ఉమా, కేసంశెట్టి పద్మ పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం లో పలు శాఖలపై సమీక్ష జరిపినఎంపీపీ గంటి మల్ల రాజ్యలక్ష్మి

రౌతులపూడి ప్రజా భూమి




రౌతులపూడి మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం లో మొదట వ్యవసాయ శాఖ పనితీరుపై వ్యవసాయ అధికారి గాంధీ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ డబ్బులు పడని వారు ఎవరైనా ఉంటే ఈనెల 28 వరకు గ్రీవెన్స్ లో అప్లై చేయవలసిందిగా రైతులకు చెప్పమని ప్రజా ప్రతినిధులకు తెలిపారు. రైతు గ్రూపులకు రెండు డ్రోన్స్ ఇవ్వడం జరిగింది ఆయన అన్నారు విద్యాశాఖ అధికారి కొండబాబు మాట్లాడుతూ కొన్ని పాఠశాలలో టీచర్ల కొరత ఉందని ఎంపీపీ రాజ్యలక్ష్మి కీ తెలిపారు. డాక్టర్ సౌందర్య మాట్లాడుతూ మేము రోజుకు ఒక గ్రామాల్లో డెంగ్యూ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి రౌతులపూడి సిహెచ్‌సి హాస్పిటల్ కి పంపించడం జరుగుతుందన్నారు. విద్యుత్ అధికారి మాట్లాడుతూ 24 గంటలు కరెంటు మీద ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గిరిజన గ్రామాల్లో ఉన్నటువంటి విద్యుత్ లేని వారికి సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివానం ప్రత్తిపాడు ఎంపీడీవో కుమార్ బాబు తదితర అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

"జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం" (నేషనల్ డెవర్మింగ్ డే) సందర్భంగా మంగళవారం ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి ) వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన గౌరవ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని తద్వారా చిన్న పిల్లల్లో పెరిగే నులి పురుగులను నివారించవచ్చని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాలల ఆరోగ్య సంరక్షణా బాధ్యత మనమందరం తీసుకోవాలని సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ మరియు ఎన్డీయే కూటమి శ్రేణులు, పెద్దిపాలెం పీహెచ్ సి వైద్యులు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పిఠాపురం లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీమతి డి. దుర్గాభవాని, వైస్ చైర్మన్ శ్రీమతి వీరకుమారి, వార్డు కౌన్సిలర్లు రాయుడు శ్రీనివాస్, పదో వార్డు కౌన్సిలర్ అల్లవరపు నరేష్, మోహన్ నగర్ ఎలిమెంటరీ స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీ స్వామి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూవిద్యార్థులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల రక్తహీనత, కడుపులో నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు తగ్గిపోతాయి. ఇది పిల్లల పెరుగుదలకు, చదువులో ఏకాగ్రతకు, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దోహదం చేస్తుంది" అని వివరించారు.పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో భాగస్వామ్యమై ఈ కార్యక్రమాన్ని స్కూల్ టీచర్స్ ఏఎన్ఎం తదితరులు విజయవంతం చేశారు.

## మర్యాదపూర్వకంగా చంద్ర బాబును కలిసిన వర్మ

**- పురుషోత్తపట్నం నీరు వదిలినందుకు రైతుల తరపున**
**- ధన్యవాదాలు తెలుపుతూ**
**నియోజకవర్గ సమస్యలు బాబుకి వివరించిన వర్మ.**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మాజీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో కలిసి పురుషోత్తపట్నం స్టార్ట్ చేయడం వలన పిఠాపురం నియోజకవర్గ అంతా కూడా నాట్లు పడ్డాయి,స్టార్ట్ చేసినందుకు ధన్యవాదాలు పిఠాపురం నియోజకవర్గం తరపున మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఇచ్చిన గత స్మృతులు ఒకసారి తలుచుకున్నారు,దీంతో పాటుగా ఏదైతే రీసర్వే జగన్మోహన్ రెడ్డి టైంలో జరిగిందో ఆ రీసెర్వే వలన ఒక రైతు నుంచి ఇంకో రైతు డిఫరెన్సెస్ అకౌంట్ ఏదైతే ఉందో ఎక్కువ తక్కువలో అవి సరి చేయుట జిల్లాలో కుదరట్లేదుకాబట్టి దానికి సంబంధించి కలెక్టర్ డెసిషన్ చేసే విధంగా చేస్తే రైతులకి ఈ యొక్క ప్రాబ్లమ్స్ పోతాయిజగన్మోహన్ రెడ్డి చేసిన ఈ సర్వే వలన రైతులు చాలామంది ఇబ్బంది పడతా ఉన్నారుకొంతమంది నా భూమి వేరే వాడిదాంట్లోకి వేరేవాడు అవి కొలతలు కొలిచి ఎవరి భూమి వారికి డివిజన్ చేయాలనుకున్నప్పుడు జిల్లా స్థాయిలో కలెక్టర్కు అధికారాలు ఇచ్చి చేస్తే బాగుంటుందని కూడా చంద్రబాబు నాయుడు గారికి లెటర్ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా తొలి అడుగు కార్యక్రమాలు పిఠాపురం నియోజకవర్గంలో బాగానే జరుగుతున్నాయి ఇప్పుడు వరకు దగ్గర 50,000 ఇల్లు వరకు చేయడం జరిగింది అని చెప్పడం జరిగింది.

## జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం మండలం కొత్తయర్రవరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాల యందు ఆరోగ్య శాఖ సిబంది ఆధ్వర్యంలో టిడిపి నాయకుడు మైరాల కనకారావు చేతులు మీదుగా కూటమి నేతల సమక్షంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు.ఈ సందర్భంగా మైరాల కనకారావు మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని,తద్వారా చిన్న పిల్లల్లో పెరిగే నులి పురుగులను నివారించవచ్చని సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బాలల ఆరోగ్య సంరక్షణా బాధ్యత మనమందరం తీసుకోవాలని ఈ సందర్భంగా కనకారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల నాని, రాయపురెడ్డి దుర్గా ప్రసాద్,ఎన్డీఏ కూటమి శ్రేణులు,ఎఎన్ఎంలు, పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో గ్రంథపాలకుల దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయం విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 12 వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం మరియు గ్రంథపాలకుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తొలుత గ్రంథాలయ పితామహుడు, ఆధునిక గ్రంథాలయ రూపకర్త శ్రీ.ఎస్.ఆర్. రంగనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం రంగనాథ్ సేవలను కొనియాడారు. గ్రంథాలయాల యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు వక్తృత్వ,వ్యాసరచన,చిత్రలేఖనం,ప్యానల్ డిస్కషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికీ ధ్రువపత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం,బి, శ్రీనివాస్, వైస్ ప్రో. వైస్ ఛాన్సలర్స్ . డా. ఎస్. రమాశ్రీ,డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్. ప్రో. వి. సత్యనారాయణ, వివిధ విభాగాల డీన్ లు, గ్రంథాలయ విభాగాధిపతి కె. అశోక్ కుమార్ మరియు గ్రంథాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబును ఘనంగా సత్కరించిన ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్

ప్రజా భూమి జగ్గంపేట



నూతనంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన జీనుమణి బాబును స్థానిక శ్రీరామ నగర్ లో జగ్గంపేట కమ్యూనిటీ పారామెడికల్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి, గండేపల్లి మండల అధ్యక్షులు ఎస్కే నూరుద్దీన్ భాష ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణి బాబు మాట్లాడుతూ పేదవారు అనారోగ్యంగా ఉంటే నిత్యం అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు అందించే ఆర్ఎంపీ డాక్టర్స్ కి ప్రభుత్వం నుండి ఈ సహాయ సహకారాలు కావలసిన అందిస్తానని అన్నారు. ఆర్.ఎం.పి డాక్టర్ల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ కి సొంత స్థలం ఉంది భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీప్తి స్కానింగ్ అధినేత వెలిశెట్టి బుజ్జి, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, చెలికాని హరిగోపాల్, మండల పిఎంపి ప్రెసిడెంట్ ఎస్.కె నూరుద్దీన్ భాష సెక్రటరీ జగతా బాబ్జి ట్రెజరర్ ఏ సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు నాగరాజు దిడ్డిసుబ్బారావు కే కృష్ణ జగదీష్ శివ శ్రీనివాస్ ఎస్ కే వలి షా వీరబాబు ఏ సత్యనారాయణ చిన్న బాబు సభ్యులందరూ సన్మానించడం జరిగినది జగ్గంపేట గండేపల్లి మండలాల యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక యంత్రాల పంపిణీ కార్యక్రమం

### హాజరైన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట టౌన్ లో స్థానిక రావులమ్మ తల్లి నగర్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆఫీస్ లో కిర్లంపూడి మండలం వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన శ్రీ సత్య ఆగ్రో సి హెచ్ సి గ్రూప్, ముద్దు కృష్ణ డ్రోన్ సి హెచ్ సి రైతు గ్రూపులకు రెండు డ్రోన్ లు అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా రైతులకు చేరువేయడం కోసం ఆధునిక యంత్రాలు 80% సబ్సిడీతో రైతులకు ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు,తోట రవి, కురుమళ్ళ నాగేశ్వరరావు, కాయల మణికంఠ,అనుకుల శ్రీకాంత్, పాలెం బాబి, అంకం ఓం కృష్ణ, గంధం శ్రీను, అడబాల వీరబాబు, మండపాక శివ ఇతరులు పాల్గొన్నారు




## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు,బుదిరెడ్డి శ్రీనివాస్, అంకం ఓం కృష్ణ, గంధం శ్రీను, ముత్యాల సుబ్బారాయుడు,మత్స తిరుపతి రాయుడు,చిరుత తాతజీ,యర్రా సాయి,సూరబతులవీరబాబు,మండపాక శివ అడబాల వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, కోలమూరి బుజ్జి, ఎలిగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి పట్ల ప్రజల ఆదరణ చూసి కూటమి ప్రభుత్వం దాడులకు పాల్పడుతుంది

## వైసిపి నాయకుల ఆవేదన

ప్రజాభూమి అమలాపురం



ప్రజలు వైసిపిని ఆదరించడం ఓర్వలేక కూటమి ప్రభుత్వం దాడులకు పూనుకుంటు అక్రమ అరెస్టుల చేయిస్తుందని వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. అమలాపురం నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యం లో అమలాపురం పట్టణ వైసిపి అధ్యక్షులు సంసాని చంద్ర శేఖర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో అక్రమ అరెస్టులను ఖండించారు. కూటమి ప్రభుత్వం దాడులను అరికట్టాలని డిమాండ్ చేసారు. అనంతరం కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి క్యూర్ ఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరిస్త బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గాఎం ఎల్ సి బొమ్మి ఇశ్రాయేల్ నియోజకవర్గ పరిశీలకులు పేరి శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు , రాజోలు నియోజకవర్గ పరిశీలకులు మట్టపర్తి నాగేంద్ర పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ చిత్రపు రామకృష్ణ రాజి రమేష్ ,ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు తోరం గౌతం మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన నరేంద్రమోదీ

## రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు

ప్రజాభూమి అమలాపురం



భారత జాతీయ కాంగ్రెస్ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు పట్ల రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పిరికి పంద చర్య గా అభివర్ణించారు. గాంధీ కుటుంబాలకు అరెస్టులు కొత్త ఏమీ కాదని, దేశ స్వాతంత్ర్య కోసం అనేక సంవత్సరాలు జైలు జీవితం అనుభవించిన కుటుంభం నుండి వచ్చిన వ్యక్తి అని అన్నారు. మత సామరస్యం కోసం దేశ సమైక్యత కోసం ప్రాణ త్యాగా లు చేసిన కుటుంబం గల నాయకుడు రాహుల్ అని అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ప్రజలను డైవర్ట్ చేయడానికి బిజెపి చేసిన ఎత్తుగడ రాహుల్ అక్రమ అరెస్టు అని కామన అన్నారు. తక్షణం రాహుల్ గాంధీకి కేంద్ర ఎన్నికల సంఘం, బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని కామన డిమాండ్ చేశారు. ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిదనీ ప్రజలు సరియైన తీర్పు ఇవ్వ నున్నారని కామన ప్రభ్యాకరరావు స్పష్టం చేసారు.

# ప్రమాదభరితంగా విధ్యుత్ తీగలు పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని సమనస శ్రీరామ్ పబ్లిక్ స్కూల్ నుండి విలసవిల్లి వెళ్లే దారి లో విధ్యుత్ తీగలు వ్రేలాడుతు ప్రమాదానికి చేరువలో ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి కానవస్తుంది. ప్రయాణీకులు ఈ మార్గంగుండా వెళ్లేందుకు భయపడిపోతున్నారు. ఈ రోడ్డు మార్గంలో వెళ్ళాలి అంటే అరచేతిలో ప్రాణాలు పట్టుకుని నడవ వలసిందే. వాహనాలు వస్తే ఏ వైరు తెగి మీద పడుతుందో నని భయాన్ని వ్యక్తం చేస్తున్నారు పక్కనే గృహాలు ఉన్నాయి. అయినప్పటికి కిందకు వ్రేలాడుతున్న తీగలను పట్టించుకునే నాధుడే లేడు. రోడ్డు మీద నడిచి వెళ్తుంటే వైర్ తగిలే పరిస్థితి ఉంది. చిన్న పిల్లలు పాటశాల లకు వేళ్లేందుకు భయపధుతున్నా సంబంధిత అధికారులు స్పందించడంలేదుఇప్పటికేనా విద్యుత్ అధికారులు స్పందించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సుందరకాండ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసిన మంత్రి సుభాష్.

## పాల్గొన్న సినీ నటులు నారా రోహిత్, యువతీ యువకులు





ప్రజాభూమి,రామచంద్రపురం.

ప్రముఖ చలనచిత్ర నటులు నారా రోహిత్ నటించిన సుందరకాండ మూవీ ట్రైలర్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం రిలీజ్ చేశారు. రామచంద్రపురంలోని బైపాస్ రోడ్లో ఉన్న విజయ్ ఫంక్షన్ హాల్లో జరిగిన కోనసీమ యూత్ సమ్మిట్ కార్యక్రమంలో ఆ సినిమా హీరో నారా రోహిత్, నిర్మాత సంతోష్, వేలాది మంది యువతి యువకుల సమక్షంలో మంత్రి సుభాష్ ట్రైలర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ట్రైలర్ చాలా బాగుందని, ఈనెల 27వ తేదీ వినాయక చవితి పండుగ రోజున ఈ చిత్రం విడుదల కానుందఅని, ఒక సందేశాత్మక చిత్రంగా, కుటుంబ సమేతంగా చూసి ఆనందించే సినిమాగా ఉండబోతుందని అన్నారు. యువత తమకి ఇష్టమైన రంగాల్లో ముందుకొచ్చి తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ మాట్లాడుతూ తను నటించిన చిత్రాలలో ఈ చిత్రంకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తను నటించిన సినిమాలోని ఒక డైలాగ్ వేదికపై చెప్పడంతో యువతీ యువకులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పల్లవి, శ్రీకాంత్, సౌమ్య తదితర యువకులు యువతకి మీరు ఇచ్చే సందేశం, మీకు రోల్ మోడల్ ఎవరు అంటూ కొన్ని ప్రశ్నలు హీరో రోహిత్ ను అడిగారు. దీనికి సమాధానం ఇస్తూ మనసుకు నచ్చింది చేయడంలోనే ఆనందమని, తన పెదనాన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రోల్ మోడల్ అని నవ్వుతూ సమాధానం ఇచ్చారు. అభిరుచి ఉన్నవాళ్లు చిత్రరంగంలోకి రావచ్చని, వారికి తప్పకుండా ప్రోత్సాహం అందిస్తానన్నారు. మంత్రి సుభాష్ చేతుల మీదుగా సినిమా ట్రైలర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్, సినీ నిర్మాత సంతోష్, యువతీ యువకులు పాల్గొన్నారు.

# రాజానగరంలో డి పి హెచ్ యు శంఖుస్థాపన

## - ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆర్ అండ్ బి శాఖ ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షలతో రాజానగరంలో నిర్మించనున్న నూతన బి పి హెచ్ యు (బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) భవనానికి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %ఒ% వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రూ.50 లక్షలతో నిర్మించనున్న ఈ బి పి హెచ్ యు భవనాన్ని ఏడాది లోపు పూర్తి చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్టు తెలిపారు. కోవిడ్ సమయంలో పరీక్షల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం బి పి హెచ్ యు లను ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో మొదటి విడతలో 166, రెండవ విడతలో 162, మూడవ విడతలో 102 డి పి హెచ్ యు లు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 19 బి పి హెచ్ యు లు మంజూరయ్యాయని చెప్పారు. సెంటర్ల నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, రాజానగరంలో ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతాయని, ఈ ప్రాజెక్టు మంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్. :సినీ నటుడు నారా రోహిత్, మంత్రి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



సంక్షేమ పథకాలు ఆద్యుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని సీనినటుడు నారా రోహిత్ పేర్కొన్నారు. తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సినీ నటులు, యువ నాయకులు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు మంగళవారం ఆవిష్కరించారు. రామచంద్రపురం బైపాస్ రోడ్డు సెంటర్లో పసలపూడి వద్ద మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సుమారు తొమ్మిది లక్షలు వెచ్చించి ఈ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆవిష్కరణ అనంతరం నారా రోహిత్ పార్టీ నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలు దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నారు. పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయ మని ప్రశంసించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించిన మహా నేతగా అభివర్ణించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నటుడిగా, అన్ని రకాల పాత్రలు పోషించిన మహానటుడుగా కీర్తింపబడ్డారన్నారు. కిలో రెండు రూపాయలు పథకం, పేదలకు పింఛన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్ర పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని ఆయన చేసిన సేవలు చిరకాలం నిలిచిపోతాయన్నారు.

ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మండపేట ఎమ్మెల్యే జోగుళ్ల వెంకటేశ్వరరావు, మంత్రి తండ్రి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లంరాజు, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం నారా రోహిత్ ను, మంత్రి సుభాష్ ను, శిల్పి వడయార్ ను కూటమి నాయకులు సత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది.

**అంతర్జాతీయ యువజన దినోత్సవంలో సినీ హీరో నారా రోహిత్, మంత్రి సుభాష్**

ప్రజాభూమి,రామచంద్రపురం.





దేశ భవిష్యత్తును నిర్ణయించేది నేటి యువతేనని, మహిళలు, యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాలని ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్లో 'కోనసీమ యూత్ సమ్మిట్' పేరుతో విద్యార్థుల్లో, యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన కోనసీమ యూత్ సమ్మిట్ సదస్సులో హీరో నారా రోహిత్, మంత్రి సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత ముఖ్య అతిథి నటుడు నారా రోహిత్ మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి వచ్చి దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నేటి తరం అన్ని రంగంలో పోటీపడుతూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నారా రోహిత్, మంత్రి సుభాష్ లను పలు ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఇరువురు ఉత్సాహంగా యువతీ యువకులతో సంభాషించడంతో వారి ఆనందానికి అవధులు లేవు. యువత సంక్షేమాన్ని కోరుతూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు పెద్ద ఎత్తున అంతర్జాతీయ యువజన దినోత్సవంను ఘనంగా నిర్వహించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం, మంత్రి సుభాష్ కు నారా రోహిత్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో యువతకు సరైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనతి కాలంలోనే 109 పరిశ్రమలు రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. సుమారు పది లక్షల కోట్లు పెట్టుబడులు రావడం ద్వారా ఎనిమిది లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి జరుగుతుందన్నారు. . విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ రాజకీయ జీవితాలు కూడా మొదట ఓటమితోనే ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా ఉదహరించి యువతలో స్ఫూర్తి నింపారు. పడి లేచిన కెరటంలా ఉవ్వెత్తున యువత ముందుకు సాగాలన్నారు. కూటమి ప్రభుత్వం నూతన పరిశ్రమల స్థాపనకు, నిరుద్యోగ నిర్మూలనకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో భారీ పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయని, తద్వారా ఆర్థికంగా నష్టపోయామన్నారు. ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా సామాజిక సేవా దృక్పథంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 43 జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు. మహిళలకు ఉపాధి నిచ్చే పలు శిక్షణలు ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ నిర్మూలన నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, మోడ్రన్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ జివి రావు, దొంగా శ్రీను, కూటమి పార్టీ నాయకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ సిఎం కిసాన్ పథకం సక్రంగా అమలు జరపాలి

ప్రజాభూమి అమలాపురం



అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ పథకానికి సంబంధిం చి ఆధార్ మిస్ మ్యాచింగ్ క్రాస్ వెరిఫికేషన్ వంటి ఐదు రకాల అంశాల తనిఖీపై రెవెన్యూ వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపుతూ మొదటి విడత నిధులు సకరంగా అందే విధంగా చూడాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాల న ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి మరియు కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డిలు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్నదాత సుఖీభవబి పిఎం కిసాన్ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకై సబ్ రిజిస్టర్ కార్యాలయాల రికార్డులతో పట్టాదారు పాస్ పుస్తక వివరాలు విచారణ పంపిణీకై సన్నద్ధత, కుల ధ్రువీకరణ పత్రాలు సుమో టాగా ధ్రువీకరణ రెగ్యులర్ విచారణ ప్రక్రి యలో పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ విచారణ అధికారుల నుండి పెండింగ్‌లో ఉన్న సాధారణ విచారణ నివేదికలను తెప్పించుకుని గడువు లోగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థా యిలో వంశవృక్షం కుటుం బ పెద్ద వివరాలు ఆధారంగా విచారిస్తూ అర్హత కలిగిన కుల ధ్రువీకరణ పత్రాలు నిర్దేశిత గడువు లోగా మంజూరు చేయా లన్నారు. జాయింట్ ఎల్ పి ఎం విభజన ప్రక్రియలో అభ్యం తరాలు లేని వాటికి తొలి దశలో విభజన ప్రక్రియ పూర్తి చేసి పథకాలు అమ లుకు చొరవ చూపాలన్నా రు. పెండింగ్ అంశాలపై విచారణపై దృష్టి పెట్టి రెండ వ దశలో అర్హులకు న్యా యం చేకూర్చాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల విచారణ వీఆర్వోలకు లక్ష్యాలు నిర్దేశించి సమ న్వయంతో ప్రక్రియ పూర్తి అయిన పిదప ముద్రింప బడిన పాస్ పుస్తకాలు సంబంధిత ప్రజా ప్రతిని ధుల సమక్షంలో పంపిణీకై చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతీ, డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల, జిల్లా వ్యవ సాయ అధికారి బోసు బాబు, సర్వే ఏడి కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాధ జిల్లా పరిషత్తు పాఠశాల లో హర్ గర్ తిరంగ.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ప్రధాని మోడీ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్తల విగ్రహాలు శుభ్రంచేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతీ విద్యార్థి వాళ్ళ ఇంటిమీద జాతీయ జెండాను ఎగురవేయాలని జాతీయ జెండాలను సర్పంచ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల మన దేశంపై శత్రు దేశాలు చేసే కుట్రపూరిత చర్యలను తిప్పి కొట్టే సమయంలో దేశ సమగ్రత,సమైక్యత బలంగా చాటుకొనే సమయం ఆసన్న ఎదురందని,కాబట్టి ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం బిజెపి మండల అధ్యక్షులు ఆకేటి శ్రీ కృష్ణ,డా:బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్నాథగిరిలో బిజేపి ఆధ్వర్యంలో ఆర్ ఘర్ తిరంగ

ప్రజాభూమి ,కాజులూరు.





హర్ గర్ తిరంగ సన్నాహక సమావేశం కార్యక్రమం గురించి భారతీయ జనతా పార్టీ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యన్నారాయణ పిలుపు మేరకు కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ ఆదేశాలతో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో జగన్నాథగిరి ఎంపిటిసి సభ్యురాలు కోప్పన లక్ష్మి జగన్నాథగిరి గ్రామంలో అంగన్వాడీ సెంటర్ కోడ్ నందు జాతీయ జెండా ప్రాముఖ్యత గురించి వివరించారు . అనంతరం సెంటర్లో చిన్నారుల కు అందజేసే ఆహారం తదితర వివరాలను అడిగితెలుసుకున్నారు. అదేవిందగా సెంటర్లో చిన్నారుల తో మమేకమైన ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మి చిన్నారులకు జాతీయ జెండాలను అందించారు. ఈ కార్యక్రమం లో అందరు సహృదయంతో దేశ సేవకె అంకిత భావంతో ఉండాలని తెలియచేస్తూ రానున్న ఆగస్టు 15 వ తేదిన ప్రతీఇంటిపైనా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ సమైక్యతను చాటుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి క అంగన్వాడీ టీచర్ సునీత, తల్లులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజం కోసం యువత ముందుకు రావాలి రిటైర్డ్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ దేశాయి మార్కారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ళ :




పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ దేశాయి మార్కా రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సమాజం రూపుదిద్దుకోవాలంటే యువత ముందడుగు వేయాలన్నారు.క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పేర్కొన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థి పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఇక్కడే చదువుకునే సమయంలో స్వామీజీ స్ఫూర్తిని పొంది నేడు ఎనలేని సేవలు చేస్తూ గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం తమకు గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ రామిరెడ్డి అన్నారు. అనంతరం 200 మంది యువతకు మేలుకో నేస్తమా పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి సేవలను ప్రశంసిస్తూ మార్కారెడ్డి, కళాశాల బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఆశ్రయం కల్పించిన వివేకనంద ఫౌండేషన్

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



పట్టణంలోని కంసాలి వీధిలో నివాసం ఉంటున్న కొర్రపాటి చిన్నమ్మ అనే వృద్ధురాలికి వివేకానంద సేవాశ్రమం అండగా నిలిచింది.. వివరాలిలా ఉన్నాయి.. కొర్రపాటి చిన్నమ్మ కి ఒకానొక కొడుకైనా వెంకటరమణ తో కలిసి జీవించేది.. ఎలక్ట్రిషన్ పని చేసుకుంటున్నా వెంకటరమణ వృద్ధురాలైన తన తల్లి లాలన పాలన చూసుకునేవాడు.. గత ఐదు రోజుల క్రితం వెంకటరమణ అనారోగ్యంతో మరణించాడు.. సొంత ఇల్లు కూడా లేని చిన్నమ్మ కొడుకు చనిపోవడంతో ఒంటరైపోయింది.. ఆమె దీన పరిస్థితిని గమనించిన స్థానికులు వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి కి సమాచారం ఇవ్వడం తో సోమవారం ఆయన తమ వాహనం లో ఓబుళాపురం సమీపంలో గల సేవాశ్రమాన్నికి తీసుకువెళ్ళారు.. కన్నీరు మున్నీరు అవుతున్నా చిన్నమ్మ కి పెద్ద కొడుకుగా నేనున్నానంటూ భరోసా కల్పించి ఓదార్చారు.. మానవత్వంతో అక్కున రామకృష్ణారెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రజాభూమి, పులివెందుల



జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని మంగళవారం ఉదయం పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. దీంతో ఎమ్మెల్సీ నన్ను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని, నేను ఇంటి నుండి బయటకి ఎక్కడ వెళ్ళనని, కావాలంటే హౌస్ అరెస్ట్ చేసుకోవాలని వారికి తెలిపారు. కానీ ఆయన మాట లెక్కచేయ కుండా పోలీసులు ఆయనను లాక్కు వెళ్లి పోలీస్ వాహనంలో కూర్చోబెట్టుకుని ఆర్కే వ్యాలీ కి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రశాంతంగా ఇంటి వద్ద ఉన్న నన్ను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అవసరమైతే హౌస్ అరెస్ట్ చేయాల్సిన పోలీసులు ఇంటి నుండి బయటకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఏమి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

## మా కణంపల్లె గ్రామంలో రీపోలింగ్ పెట్టించాలి ఎంపీడీవో కు వినతి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని కణంపల్లె గ్రామ మహిళలు మంగళవారం ఎంపీడీవో కృష్ణమూర్తి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా గ్రామ మహిళలు మాట్లాడుతూ పులివెందుల మండలం పరిధిలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నిక ల్లో మా గ్రామంలో మా ఓట్లను కొంతమంది కొత్త వ్యక్తులు వచ్చి మా ఓట్లు వేయనీలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో దాదాపు 100 మంది పైన కొత్త వ్యక్తులు వచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేశారన్నారు.మా గ్రామంలో మొత్తం 467 ఓట్లు ఉన్నాయని వారన్నారు. 40 ఏళ్ల చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని వారన్నా రు. మా ఓట్లు మేము వేసుకునేందుకు వీలుగా మా గ్రామంలో రీపోలింగ్ జరపించాలని ఎంపీడీవో కృష్ణమూర్తిని వారు కోరి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. మహిళలు అని కూడా చూడకుం డా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి బెదిరించి ఓట్లు వేయకుండా చేశారన్నారు.

## నేటి నుండి మేజర్ పంచాయతీలో ఆధార్ నమోదు కేంద్రం

ప్రజా భూమి ముద్దనూరు

నేటి నుండి మేజర్ పంచాయతీలోని సచివాలయం1లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో పరిపూర్ణఅరుంధతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజు కార్యాలయం విధుల సమయంలో ప్రజలు వారికి సంబంధించిన ఆధార్ నమోదు చేసుకోవాలని తెలిపారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం సురక్షితం

ప్రజా భూమి ముద్దనూరు



కడుపులో నులిపురుగులను నివారిస్తే ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ శ్రీకాంత్, కరిష్మా పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణంలో ఇన్చార్జి ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి హెడ్మాస్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగులు నివారణ మందులు తినిపించారు, ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు వయసు ఉన్న వారు ఈ అల్బెంట్ జోన్ నివారణ మందులు వేసుకోవడం వలన కడుపులో ఉన్న నులిపురుగులు చనిపోయి రక్తహీనత తలనొప్పి తదితర వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకి కాకుండా అంగనవాడి సెంటర్లలో ఉన్న చదువుతున్న 5017 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా వీరిలో 4838 మంది విద్యార్థులకు మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కొండమ్మ హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

### రాష్ట్రంలో శాంతిభద్రతలను లోపించాయి :ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డిని పోలీసులు మంగళ వారం తెల్లవారుజామున ఆయన నివాసానికి చేరుకొని బలవంతంగా పోలీస్ వాహనం ఎక్కించా రు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు సమయంలో ఇంట్లో ఫర్నిచర్,పూల కుండీలను ధ్వంసం చేసి నానా హంగామా సృష్టించారు. దీంతో అక్కడ ఉన్న వైకాపా కార్యకర్తలు పోలీస్ వాహనా లను అడ్డుకొని పోలీస్ వాహనాల ముందు నిరసన తెలియజేశారు. దీంతో పోలీసులు వారి అందరిని పక్కకు లాగే ఎంపీ అవినాష్ రెడ్డిని కడపకు తీసు కెళ్లారు. అక్కడ నుండి జమ్మల మడుగు తీసుకు వెళ్తున్నారని సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచరులు, నాయకులు కలిసి అడ్డుకోవడంతో నిర్జీ గ్రామం లోని మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసం వద్ద ఎంపీని వదిలి పోలీసులు వెళ్లిపోయారు. ఎంపీ అవినాష్ రెడ్డి అక్కడనుండి ఎర్రగుంట్ల వరకు ర్యాలీ నిర్వహించా రు. ఎర్రగుంట్ల నుండి పులివెందులకు ఎంపీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం జరుగుతుం దని, శాంతిభద్రతలు లోపించాయ



న్నారు. పోలీసు లు ఎన్నికలను ప్రశాంతంగా జరపాల్సింది పోయి టిడిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారన్నా రు. బయట ప్రాంతాల నుండి వచ్చిన వారిని పోలీసులు గుర్తించి అరెస్టు చేయకుండా, గ్రామాల లో దౌర్జన్యాలు చేస్తున్న, దొంగ ఓట్లు వేస్తున్న టిడిపి నాయకులకే వత్తాసు పలుకు తున్నారు అన్నారు. ఇంత అన్యాయమైన ప్రభుత్వాన్ని ఎక్కడ చూడలే దన్నారు. ఎన్నికల కమిషన్ పులివెందులలో జరుగు తున్న తతంగమంతా అంతా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూడుసార్లు ఎంపీగా గెలిచిన నన్ను బలవంతంగా పోలీసులు లాక్కొని వెళ్లి జీపులో వేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వందల మంది టిడిపి గుండాలు బయట నుండి వచ్చి పోలింగ్ స్టేషన్లో దూరి రిగ్గింగ్ చేస్తున్నారన్నారు. ఇవన్నీ చూస్తూ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు.

## 40 ఏళ్ల చరిత్ర తిరగరాయబోతున్నాం

### ఓటర్లు స్వచ్ఛందంగా ఓట్లు వేస్తున్నారు
### మా ప్రభుత్వ పథకాలే నన్ను గెలిపిస్తాయి
### జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలం పరిధిలో జరుగుతున్న జడ్పిటిసి ఉప ఎన్నికల్లో 40 ఏళ్ల చరిత్రను తిరగరాయబోతున్నామని, మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపించబోతున్నాయని, ప్రజల స్వచ్ఛందంగా నాకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేశారని జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ వారి పల్లె




గ్రామం బూతులో జరుగుతున్న ఎన్నికలను ఆమె పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని బూతులలో చిదురు మధురు సంఘటన మినహా ఓట్లు ప్రశాంతంగా జరుగుతున్నా యని ఆమె అన్నారు. మా గెలుపును చూడలేక మాపై కొంతమంది దృశ్యప్రచారం చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవబోతున్నానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఉద్రిక్తత: ఒంటిమిట్ట మండలంలో టీడీపీ-వైఎస్ఆర్‌సీపీ ఏజెంట్ల మధ్య ఘర్షణ



ప్రజా భూమి ఒంటిమిట్ట: జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ మంగళవారం నాడు ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి, నడింపల్లి, చింతరాజుపల్లి, సాలా బాదు, గొల్లపల్లి గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) వర్గాల మధ్య జరిగిన ఘర్షణలతో అక్కడి శాంతి భద్రతల పరిస్థితి తారాస్థాయికి చేరింది ఓటింగ్ కేంద్రాల వద్ద టీడీపీకి చెందిన ఏజెంట్లను పోలింగ్ బూత్‌లలోకి అనుమతించకపోవడంతో మొదలైన గొడవ, వైసీపీ ఏజెంట్లు ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలతో ముదిరింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమ్మర్ధి జగన్మోహన్ రాజు తక్షణమే బూత్‌ల వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అధికారులను ప్రశ్నిస్తూ ఓటింగ్ సరళిపై వివరణ కోరారు ఈ సంఘటనలపై స్పందించిన టీడీపీ నాయకులు, తమ పార్టీ ఏజెంట్లను బూత్‌లలోకి అనుమతించక



పోవడమే కాకుండా, వైసీపీ వర్గాలు రెచ్చగొట్టే ప్రవర్తనకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. మరి వైసీపీ నేతలు మాత్రం తమ అభ్యర్థులపై టీడీపీ కార్యకర్తలు దురుసుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు మంటపంపల్లి పోలింగ్ కేంద్రంలో సైతం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి సుబ్బారెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం, అంజద్ భాష, వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే రవి, జడ్పీ వైస్ చైర్మన్ నిత్యానంద రెడ్డి అక్కడికి చేరుకొని వాగ్వాదానికి దిగారు. పరిస్థితి అదుపు తప్పే ముందు పోలీసులు మధ్యవర్తిత్వం చేసి రెండు వర్గాలను సర్దిచెప్పారు టిడిపి, వైసిపి ఘర్షణలో మంటపంపల్లి వద్ద కడప చెన్నై జాతీయ రహదారిపై వాహనాల రాకపోగాలకు తీవ్ర అంతరాయం కలిగి ట్రాఫిక్ జామ్ అయింది ఏది ఏమైనా శాంతియుత ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది సంఖ్య పెంచాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ గౌరీ దేవి సామూహిక మంగళ గౌరీ దేవి వ్రతం

ప్రజాభూమి, వేంపల్లె

మహిళా మండలి బలిజ సంఘం, ఆకుతోట సంఘం ఆధ్వర్యంలో శ్రీ గౌరీ దేవి అమ్మవారికి సామూహిక మంగళ గౌరీ దేవి వ్రత పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంభూరి కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు శంకరమంచి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారని చెప్పారు. పూజా, కార్యక్రమాలు అనంతరం భక్తులకు కొత్తూరు వరలక్ష్మి, జగన్ మోహన్ తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం గౌరవాధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, డాక్టర్ రంగయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు కొత్తూరు రత్నాలమ్మ , మహిళా మండలి కన్వీనర్ డాక్టర్ రాజారామ్, మహిళా మండలి సభ్యులు, తదితర మహిళలు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ ప్రాముఖ్యమైనది

ప్రజాభూమి, వేంపల్లె

నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భముగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలియజేశారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. కే సతీష్ మాట్లాడుతూ పరిసరాల అపరిశుభ్రత, వ్యక్తిగత అపరిశుభ్రత ద్వారా మానవ దేహంలోనికి హాని కలిగించే సూక్ష్మజీవులు చేరుతాయని, తత్ఫలితంగా రోగ నిరోధక శక్తిని కోల్పోతామని తెలియజేశారు. ఈ రోగనిరోధక శక్తిని హరించే క్రిములను



నివారించుటలో ఆల్బెండజోల్ పాత్ర గణనీయంగా ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు ఆల్బెండజోల మాత్రలను భోజనము తర్వాత తీసుకోవలసినదిగా ఉద్బోధించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించి ఎలా వినియోగించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిడి తేజేంద్ర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే లతారెడ్డిని గెలిపిస్తున్నాయి

### ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేస్తాం
### 40 సంవత్సరాల చరిత్ర పులివెందులలో తిరగరాయబోతున్నాం
### ఇక రాబోయే రోజులు కూడా మావే
### మంత్రి సవితమ్మ

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో మా రెడ్డి లతా రెడ్డి గెలవబోతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజలు ఆకర్షి తులై కూటమి ప్రభుత్వం సైకిల్ గుర్తుకు ఓటు వేశారని మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి, ఆర్ శ్రీనివాసరెడ్డి, బీటెక్ రవి, భూపేష్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక్కడ రాబోయే రోజులు కూడా మావేనని, 40 సంవత్సరాల చరిత్రను పులివెందులలో మారెడ్డి లతా రెడ్డి గెలుపుతో తిరగరాయబోతున్నామని వారన్నారు. ప్రజలు మార్పును కోరుకొని స్వచ్ఛం దంగా ఓటు వేశారన్నారు. మేము ఇచ్చిన హామీల ప్రకారం తొందర్లోనే ఎర్రబల్లెచెరువుకు పూర్తి స్థాయి లో నీళ్లు తెప్పియడం, అరటిపంట నష్టపరిహారం పూర్తిస్థాయిలో తెప్పించడం జరుగుతుందన్నారు. వైకాపా నాయకులు ప్రజల



స్వచ్ఛందంగా వచ్చి ఓట్లు వేస్తూ ఉంటే ఓటర్లను అడ్డుకొని స్లిప్పులు చించి వేయడం కూడా జరిగిందన్నారు. టిడిపి నాయకుల వాహనాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి పోలీసులు టిడిపి నాయకులకు సహకరించారనడం విడ్డూరం గా ఉందన్నారు. మా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం 6 గంటలకు వదిలి వేయడం జరిగిందన్నారు. కానీ నిన్ను ఉదయాన్నే అరెస్టు చేసి తొమ్మిది గంటలకు వదిలి పెట్టడం జరిగిందన్నారు. మరి పోలీసులు ఎవరికి పనిచేస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారు కాబట్టే స్వచ్ఛందంగా వచ్చి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయడం జరిగిందన్నారు. మారెడ్డి లతా రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవ బోతుందని ఆమె గెలుపుకు సహకరించిన జిల్లా నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## టీటీడీకి రెండు బ్యాటరీ బగ్గీలు విరాళం..!

ప్రజా భూమి, చంద్రగిరి: (తిరుమల)



బెంగుళూరుకు చెందిన చంద్ర శేఖర్ అనే భక్తుడు మంగళవారం టీటీడీకి రూ.11 లక్షలు విలువైన రెండు బ్యాటరీ బగ్గీ వాహనాలను విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి డిప్యూటీ ఈవో లోకనాథంకు వాహన తాళాలు అందజేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాటును పరిశీలించిన కమిషనర్ఎన్.మౌర్య!

ప్రజాభూమి ,చంద్రగిరి: (తిరుపతి)



పోలీసు పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. ముఖ్య అతిథులు, అధికారులు, అవార్డు గ్రహీతలు, స్వాతంత్ర సమరయోధులు, వారి కుటుంబ సభ్యులు కూర్చునేందుకు ప్రత్యేకంగా గ్యాలరీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారు కూర్చునేందుకు ఏర్పాటు చేస్తున్న గ్యాలరీ లను పరిశీలించారు. ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేయనున్న ఎక్సిబిషన్ స్టాల్స్ ను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని, ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు 14 వ తేదీ మధ్యాహ్నం లోపు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఆర్డీవో రామ్మోహన్, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. మహేష్, తదితరులు ఉన్నారు.

## వినాయకచవితికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టండి కమిషనర్ ఎన్. మౌర్య..!

ప్రజా భూమి, చంద్రగిరి: (తిరుపతి)



వినాయక చవితి సందర్భంగా వినాయక సాగర్ జరిగే నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం అధికారులతో కలసి వినాయకసాగర్ ను పరిశీలించారు. భక్తులు విగ్రహాలు నిమజ్జనం చేసే పాండ్ ను మంచి నీటి తో నింపాలని, భక్తులు తిరిగేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఒక వైపు నుండి వాహనాల్లో విగ్రహాలు తీసుకువచ్చి, మరో మార్గంలో బయటకు వెళ్ళేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు అధికారులు పక్కాగా చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట స్మార్ట్ సిటీ ఈఈ రవి, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ ఉన్నారు.

## చొక్కారెడ్డి వెంకటరామి రెడ్డి పార్టీవదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి,తిరుపతి రూరల్ ,



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తుడా ఉద్యోగి చొక్కారెడ్డి వెంకటరామిరెడ్డి మృతి.చొక్కారెడ్డి వెంకటరామిరెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని చొక్కారెడ్డి వెంకటరామిరెడ్డి మృతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జంకె

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం కుందూరు వెంకటరెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి గౌస్ మొహిద్దిన్ తంబి వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి నాలి కొండయ్య. పలువురు నాయకులు పాల్గొన్నారు

## రైతులు ఈ పంట నమోదు తప్పనిసరి ఏవో. బుజ్జి బాయ్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలంలోని కొండేపల్లి, శివరాంపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు మన గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదుప్రక్రియ.చేయించుకోవలెను అని తెలియజేశారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటువంటి పంట నష్టపరిహారము మరియు వేసినటువంటి పంటను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా కౌలుకు వేసుకునేటువంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవలెను.అదేవిధంగా పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా పథకం కింద మీ పేరును నమోదు చేసుకోగలరని తెలియజేశారు . వరి 860, కంది 430, ఎండుమిరప 4500, మినుములు 205 ఎకరానికి ప్రీమియం మన సిఎస్సి సెంటర్లో నమోదు చేయించుకోవాలని, పంటల బీమా రెండు రోజుల్లో ముగియనున్నది కావున గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర సోయింగ్ సర్టిఫికేట్ తీసుకొని ఇన్సూరెన్స్ కట్టవలెనని తెలిపారు . అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్పీసీఐ ఇన్ ఆక్టివ్ మరియు లింకు కాని రైతులు వారి యొక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఎన్పీసీఐ లింకుచేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ పంట నమోదు ప్రక్రియలో మార్కాపురం ఏవో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారీ రమేశ్ గారు వి ఏ ఏ ఈశ్వర్ రెడ్డి నికరంపల్లి వి ఏ ఏ రాజశేఖర్ రెడ్డి మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## వెయ్యి అడుగుల జాతీయ జండా తో భారీ ప్రదర్శన ర్యాలీ..!

**తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ..**

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి)





తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ ఆ దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఆమంగళవారం ఉదయం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, టూరిజం, ఎస్.వి యునివర్సిటీ సంయుక్తంగా మహతి ఆడిటోరియం నుండి ఎస్.వి యూనివర్సిటీ స్టేడియం వరకు వెయ్యి అడుగుల భారీ జాతీయ జెండాతో విద్యార్థిని విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, కమిషనర్ ఎన్.మౌర్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన మేరకు ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో, రాష్ట్ర, దేశ స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రెండు వారాల పాటు నిర్వహించుకోవాలని తెలిపారని అన్నారు. వే ఫౌండేషన్ సంస్థ అందించిన వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2050 నాటికి మొదటి స్థానానికి చేరుకోవడానికి యువత కృషి చేయాలని అన్నారు. దేశం యొక్క పురోగతి గురించి అపోహలు తొలగించి, దేశాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి తోడ్పాటును అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గతంలో కేవలం ఆఫీసులు, సంస్థల్లో మాత్రమే జెండా ఎగురవేసే వారని అన్నారు. ఇప్పుడు ప్రతి ఇంట్లో జెండా ఎగురవేసేలా ప్రోత్సహించడానికి రెండు వారాల కార్యక్రమం రూపకల్పన చేసి ప్రారంభించామని అన్నారు. సెల్ఫీ పాయింట్ వద్ద మీరు సెల్ఫీ దిగి అప్లోడ్ చేస్తే సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ఒక రోజుకే పరిమితం చేయకుండా, ప్రతిరోజూ మన పనుల్లో ఆ స్ఫూర్తి కనిపించేలా ఉండాలని అన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నగర పరిశుభ్రతకు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ అప్పారావు, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, రేవతి, కాంచన, కుమారి, అన్నా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ సేవా.ఆధ్వర్యంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కృష్ణాష్టమి పండుగ సందర్భంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి మార్కాపురం పట్టణంలో డి.ఇ.నాగ శేషు స్వగృహం నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూమార్కాపూర్ ప్రాంతంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం మంచి సాంప్రదాయం అని శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులను అభినందించారు. అనంతరం పదిమంది పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఇద్దరు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 10000 చొప్పున 20000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. గొర్ల రమణ హెూమ్ గార్డ్ కుమారుడు వెంకట రాజేష్ నవోదయ పరీక్షలలో అధిక మార్కులు సాధించారు వారి పై చదువుల కోసం పదివేల రూపాయలు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు 10,000 ఆర్థిక సాయం అందించారు. మరో విద్యార్థి కుందూరు లలిత కి ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువులు చదవడానికి ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పదిమంది పేదలకి విశ్రాంతి ఉద్యోగి కడియం అల్లూరయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. మరో విద్యార్థి నీ కన్నెబోయిన రాధిక కు పై చదువుల కోసం శ్రీ కృష్ణ సేవా సమితి ప్రతినిధుల ఆధ్వర్యంలో 2000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. వీరి ఇరువురిని శ్రీకృష్ణ సేవ సమితి సభ్యులు సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులతో చదువుకోడానికి ఇబ్బంది పడే విద్యార్థులకు సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని వారిని అభినందించారు. అనంతరం ఇటీవల ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందిన మద్దర్ల .రాజయ్య ని శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు



## వార్డులలో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాభూమి మార్కాపురం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండారెడ్డి కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న ప్రధాన సమస్య సైడ్ కాలవల సమస్య చాలా ఇబ్బందిగా ఉందని ఇంట్లో వాడకపు నీరు వర్షపు నీరు కానీ రోడ్డు మీద నిలిచిపోయే దుస్థితి మరియు నీటి కొరత ఎక్కువగా ఉందని అయితే అక్కడ సాగర్ నీరు వారం 10 రోజులకు ఒకేసారి వస్తుండడంతో ఆ నీటితోనే సర్దుకోవాలని వస్తుంది అని అక్కడ ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అయితే ఇది గమనించిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారులు ఇక్కడ వారి సమస్యలను పరిష్కరించాలని మీడియా ద్వారా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ వలి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మరియు మహిళా జిల్లా అధ్యక్షురాలు రిహానాబాను తర్లుపాడు మండల అధ్యక్షులు హుస్సేన్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరి మండలాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం:ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, చంద్రగిరి






ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని.లి చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే నా ప్రథమ లక్ష్యం అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మెగా డీఎస్సీ పై తొలి సంతకం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటుగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నరని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం చంద్రగిరి మండలం అభివృద్ధి నోచుకోలేదు. మండలంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి, జూట్ బ్యాగ్ ట్రైనింగ్, టైలరింగ్ వంటి శిక్షణ ఇచ్చి శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే. చంద్రగిరి మండలం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకంలో 4504 రైతులకు సుమారు 2కోట్ల 94 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు .కల్ రోడ్ పల్లి, ఎం.కొంగరవారిపల్లి పంచాయతీలలో సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసామన్నారు . కొన్ని అనివార్య కారణాలవలన కొంతమందికి పథకాలు అందలేదు. అందని వారి యొక్క సమస్యను అధికారుల వద్దుకు తీసుకువెళ్లితే సమస్య పరిష్కారం చూపుతారని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే. అనంతరం కల్ రోడ్ పల్లి, ఎం.కొంగరవారిపల్లి పంచాయతీలోని సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని ... మరికొన్ని సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యేగారు..... స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్ , ఫించను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, వాటర్ ట్యాంక్, డ్రైనేజ్ ఇతర ప్రధాన సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా పై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంటిపి కిట్ల అమ్మకాలు, కొనుగోళ్ల చట్టంపై అవగాహన

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:

మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం – 1971 పట్ల మంగళవారం గుంతకల్లులోని ఆర్డిఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో మెడికల్ షాపులు నిర్వహిస్తున్న యజమానులు, ఫార్మా సిస్టర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యుల ప్రిస్క్రిప్షన్స్ లేకుండా ఎంటిపి కిట్ల అమ్మకాలు పూర్తిగా నిషేధమన్నారు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం – 1971 ప్రకారం అబార్షన్ కోసం ఎం టి పి కిట్లవినియోగం కేవలం అర్హత కలిగిన వైద్యుల పర్యవేక్షణలో సురక్షితమైన ఆసుపత్రులు లేదా క్లినిక్కుల్లో మాత్రమే జరగాలని సూచించారు. గుంతకల్లు డిఎస్పీ ఆముదాల శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎంటిపి కిట్ల అమ్మకాలు, కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా మహిళల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం కలిగిస్తుందన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఎంటిపి కిట్ల వాడకం వల్ల అధిక రక్తస్రావం జరిగే అవకాశం ఉందన్నారు.గర్భాశయానికి ఇన్ఫెక్షన్ కలగడమే కాకుండా భవిష్యత్తులో గర్భధారణ సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉందన్నారు. అందువల్ల మహిళల ఆరోగ్యం, ప్రాణ భద్రతను కాపాడుకోవడం అందరి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. ఎంటిపి కిట్ల వినియోగం ఎప్పుడూ వైద్యుల సూచనతో మాత్రమే జరగాలన్నారు. స్వయంగా లేదా ప్రిస్క్రిప్షన్ లేకుండా వాడటం ప్రమాదకరమన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే మెడికల్ షాపుల లైసెన్సు రద్దు చేయడమే కాకుండా శిక్షలు కూడా తప్పవన్నారు. చట్టబద్ధమైన మార్గంలోనే ఔషధాలు అమ్మకం జరగాలన్నారు. జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం మన బాధ్యత, సరైన వైద్య సలహా లేకుండా ఎంటిపి కిట్ల ను వాడొద్దన్నారు. చట్టాన్ని పాటించండి జీవితాలను రక్షించండి అని కోరారు. అనుమతి లేని అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్. రమాదేవి,మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, వన్ టౌన్ సీఐ బి. మనోహర్, గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పి పి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, ఎం ఓ అసిస్టెంట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.